VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No. H 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 311] విజయవాడ • 29-1-1965 శుక్రవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు 34 00
ఆరు మాసాలు	15.50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2.65	2 90

కంబి, ధర్మవరం, కొత్తర్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు పేరు పొందిన
మెహర్ క్లాత్ షాప్
గవర్నరు పేట — విజయవాడ-2
ఫోను 1134 — ప్రో: మూజేటి రామమోహనరావు & కో.

సామాజికన్యాయంపున దిగరాజకీయసుస్థిరత

లాలాలజపత్ రాయ్ శతవార్షికజయంతిసందర్భంలో రాష్ట్రపతిఉద్బోధ

ఢిల్లీలో రు 10 లక్షల గుప్త ధనం స్వాధీనం

బ్రోకర్ల, ఆహారధాన్యాల వర్తకులనుండి

న్యూఢిల్లీ, జనవరి 27

కేంద్ర సి.బి.డి. శాఖ ఉద్యోగులు శనివారం నోట్లు, నగలు, హుండీలు మొత్తం రు 10 లక్షలను ఢిల్లీలోని వివిధ ఆహార ధాన్యాల వర్తకుల కొట్లనుండి, బ్రోకర్లనుండి గత కొంది రోజులలో జరిపిన దాడులలో పట్టుకున్నారు.

ఇటీవల ఢిల్లీలో ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరగడానికి గుప్తధనం దోహదకరమని అందిన సమాచారాన్నిబట్టి ఈదాడులు జరిపారు.

ఈ దాడుల సందర్భంలో పట్టుబడిన అనేక రికార్డులను, దొంగలెక్కలను పరిశీలించుతున్నారు.

ప్రపంచ కార్మికసంస్థకు చందాలు చెల్లించ నిరాకరిసున్న చైనా

మాస్కో, జనవరి 27

గత మూడు సంవత్సరాలనుండి ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యకు చైనా అల్బేనియా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నామ్ దేశాలు తమ చందాలను చెల్లించలేదు.

ఈ విధంగా ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యపై ఒత్తిడి తెచ్చి, దాని విధానాలను ఎలాగైనా మార్పించాలని చైనా నాయకులు చూస్తున్నట్టు కన్పిస్తున్నది.

వచ్చే అక్టోబరు 8 నుంచి 15వ తేదీవరకు బ్రాస్లో జరిగే ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య మహాసభలో ఈ సమస్యను చర్చిస్తామని తెలుస్తున్నది.

విజయవాడ మిల్లర్ల అప్పీలుత్రోసివేత

న్యూఢిల్లీ, జనవరి 27

ధాన్యం, బియ్యం ధరలు నియంత్రణమని విజయవాడ డిప్యూటీదై రెజర్ (ఆహారశాఖ)ను కోరుతూ కేంద్రప్రభుత్వం 1957 జూన్‌లో పంపిన ఉత్తర్వులను సవాలుచేస్తూ విజయవాడకు చెందిన మిల్లర్లు పెట్టుకున్న అర్జీని సుప్రీంకోర్టు త్రోసివేసింది.

ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులు రాజ్యాంగంలోని 19(1) (జి)(యస్) 14 31 నిబంధనలకు విరుద్ధమని మిల్లర్లవాదన

ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం కావని న్యాయమూర్తి తనతీర్పులో స్పష్టంచేశారు.

5 వ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణ పరిశీలనకు ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 27

పబ్లిక్‌రంగంలో 5 వ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంగురించి పరిశీలన జరగడానికి ఆంగ్లో అమెరికా కంపెనీతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

భారత కార్మికవర్గానికి రష్యాకార్మికులసందేశం

మాస్కో, జనవరి 26

భారత రిపబ్లిక్ 15 వ వార్షికోత్సవ సందర్భంలో అఖిల సోవియట్ ట్రేడ్ యూనియన్‌ల కేంద్ర సంస్థ శుభాకాంక్షలు తెలుపుతూ అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు, అఖిల భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు, ఇతర ట్రేడ్‌యూనియన్ సంస్థలకు సందేశాలు పంపించింది

జైళ్లలోని పోటీపార్టీ నాయకులచే ప్రభుత్వానికి లేఖలు

తాము ఆ పార్టీ వారం కాదని 12 మంది ప్రకటన

హైదరాబాద్, జనవరి 27

ఇటీవల రక్షణచట్టంక్రింద అరెస్టు కాబడిన పోటీపార్టీ నాయకులలో సుమారు 12 మంది తాము ఆ పార్టీకి చెందినవారం కాదని రాష్ట్రప్రభుత్వానికి లేఖలు ప్రాసినట్లు రాష్ట్ర న్యాయశాఖా మంత్రి శ్రీ పి వి నరసింహారావు నేడు తెలియజేశారు

ఇప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో అరెస్టయిన పోటీపార్టీనాయకుల సంఖ్య 179

లేఖలు ప్రాసినవారిని విడుదలచేసేవిషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని వీరు వత్రికలవారితో అన్నారు.

పోటీపార్టీ నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జైళ్లలో ఉన్నారనీ వీరందరినీ ఒకే జోనుకు తేర్చడం సాధ్యంకాదనీ మంత్రి అన్నారు. డిటెన్యూలందరికీ అన్ని సౌకర్యాలు యివ్వడం జరుగుతుందనీ వైట ప్రపంచంలో వారికి సంబంధం లేకుండా చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమనీ అన్నారు. పేరే ఆదాయాలు లేని వారి కుటుంబాలకు ఎలవెన్సులు యిచ్చేవిషయం ఆలోచిస్తామనీ ఒకే చోట ఉంచుతామని, డిటెన్యూలను ఒకే చోట ఉంచుతామని, అవిధంగాచేస్తే వారి కుటుంబాలవారు ఇంటర్వ్యూలు జరపడానికి వీలుగా ఉంటుందనీ అన్నారు.

మజ్దూర్ పంచాయత్‌కు రష్యన్ కార్మిక సంస్థ రిపబ్లిక్ దిన సందేశం

బొంబాయి, జనవరి 28

భారత రిపబ్లిక్ 15 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ కార్మిక సంఘాల కేంద్ర సంస్థ, సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన పనిచేస్తున్న హింద్ మజ్దూర్ పంచాయత్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక సందేశాన్ని పంపింది.

'స్వదేశ ఆర్థికాభివృద్ధికోసం, జాతీయ స్వాతంత్ర్య పరిపుష్టికోసం విశాల ప్రజాసీకపు జీవనస్థాయి పెంపుదలకోసం భారత కార్మికవర్గం చేస్తున్న నిర్విరామ కృషిని అభినందిస్తున్నాం.

"తమ ప్రయోజనాల కోసం జరిపే కృషిలో భారత కార్మికవర్గం అభివృద్ధి నిరోధకశక్తుల, సామ్రాజ్యవాదుల శతంత్రాలను వమ్ముచేసి ఉజ్వల భవిష్యత్తు దిశగా పురోగమిస్తుందని ఆశిస్తున్నాం" అని ఆ సందేశంలో పేర్కొన్నారు

చర్చిల్ అంత్యక్రియలకు స్వరణ్ సింగ్ హాజర్

న్యూఢిల్లీ, జనవరి 28

బ్రిటిష్ మాజీ ప్రధాని చర్చిల్ అంత్యక్రియలకు, భారత విదేశాంగశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ హాజరవుతున్నారని నేడిక్కడ ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

శ్రీ మంత్రులు ప్రధాని 27 వ తేదీన శ్రీ సత్యనారాయణిన్తా భవనంలో యిష్టాగోష్ఠి సమావేశం జరుపుకున్నారు.

అగ్నిగుండంలో దూకడానికైనా సిద్ధపడే ధీరత్వానికి లాలాజీ చిహ్నమని ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 28

సామాజిక న్యాయం ప్రాతిపదికపై రాజకీయ సుస్థిరతను సాధించాలనే గుణపాఠాన్ని లాలాలజపతిరాయ్ జీవితం నుండి గ్రహించాలని, రాష్ట్రపతి రాధాకృష్ణ లజపతిరాయ్ శతవార్షిక జయంత్యుత్సవాలను ఆరంభిస్తూ గత రాత్రి రేడియోలో ప్రసంగించారు. సంకల్పం, సహనం తగినంతగా ప్రదర్శించినట్లయితే ఏ అంతర్జాతీయ వివాదాన్నయినా శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవటం సాధ్యమేననికూడా ఆయన అన్నారు.

కీర్తిశేషులు లాలాలజపతిరాయ్ శతజయంత్యుత్సవ సందర్భంలో నేటిరాత్రి 8 30 గంటలకు అఖిలిండియా రేడియోలో భారతజాతి నుద్దేశించి ప్రసంగిస్తూ డాక్టరు రాధాకృష్ణ యింకా యిలా అన్నారు:

"ఈనాడు ప్రపంచంలో పలుచోట్లయుద్ధాలు జరుగుతున్నాయి. అణ్యస్త్రనిల్వలు గుట్టలుగుట్టలుగా పేరుకుపోతున్నాయి

ఇలాంటి స్థితిలో ప్రపంచ శాంతదూతగా గాంధీజీ బోధించిన మార్గానికి మించిన ఉత్తమ మార్గం మరొకటి లేదని గుర్తించడం వివేకవంతుల లక్షణం.

'మనం బాధలు పొందవచ్చు. కాని మన ఇతరులకు బాధలు కల్గించరాదు,' అని డాక్టరు రాధాకృష్ణ ఉద్బోధించారు.

లాలా లజపతిరాయ్ సదుదాహరణను పేర్కొంటూ రాష్ట్రపతి యిలా అన్నారు:

'ఆయనలో దేశభక్తి జ్వలిస్తూండేది అగ్నిగుండంలో దూకడానికైనా వెనుతీయని ధీరస్వభావం ఆయనది. బాధలను భరించడమనికి ఆయన జంకేవాడు కాదు, బ్రిటను, అమెరికాలలో ఆయన గడిపిన ప్రవాస జీవితమే అందుకు చక్కని నిదర్శనం. మృత్యువుముగా తనువు చాలి పడబ్నిబట్టి ఆయన లోని చేవ ఎలాంటిదో స్పష్టమవుతున్నది"

"లాలా లజపతిరాయ్ జీవితంనుంచి, కృషి నుంచి, మనం నేర్చుకొనవలసిన గుణపాఠం ఏదైనా వున్నదంటే, అది సామాజిక పరిసమానత్వ ప్రాతిపదికపై రాజకీయ సుస్థిరతను సాధించడమే'నని డాక్టరు రాధాకృష్ణ వివరించారు.

మన సమాజంలోని అన్నిరకాల అసమానత్వాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించడ మొక్కటే లాలాలజపతిరాయ్‌కి మనం అర్పించగల నిజమైన అయన ఉద్బోటించారు.

ప్రధాని జోహార్లు

లాలాజీ జీవితం భారత జాతీయోద్యమ దర్పణం అని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ లజపతిరాయ్ శత జయంతి ఉత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

తమ తరంవారి యోధనాశీలతకు ఆయన కొత్త మెరుగుదు దిద్దారు.

ఫలానా హక్కులు కావాలి అంటూ తీర్మానాలు చేసినంతమాత్రాన ప్రయోజనం శూన్యమనిఆయన చెప్పేవారు మనకుసంపూర్ణ స్వతంత్రం కావాలి: అందుకు మనం కృషి చేయాలి. అవసరమైన త్యాగాలు చేయడానికి సిద్ధపడాలి అని లాలాజీ చెప్పేవారు అని శ్రీ శాస్త్రి గుర్తుచేశారు.

'ఆయన మనదేశ ప్రజల దృక్పథాన్ని సమూలంగా మార్చివేసి, జాతీయతకు నూతన ఉత్తేజం కల్గించారు. స్వతంత్రం కోసం ఆయన ఎలుగెత్తి ఘోషించారు. అనేక బాధలను సహించారు ఆ ఆశయ సిద్ధికే తుదకు అహుతి అయ్యారు. ఆ మహోపదేశాన్ని అనుగుణంగా నడిస్తే మన దేశం తప్పక పురోభివృద్ధి చెందుతుంది." అని శ్రీ శాస్త్రి చెప్పారు

అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ నుంచి ఇండొనేషియా నిష్క్రమణ?

జకార్తా, జనవరి 27

అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థనుంచి ఇండొనేషియా నిష్క్రమించే విషయమై డాక్టరు సోకర్నో ప్రస్తుతం పరిశీలిస్తున్నారని నేడిక్కడ కేంద్ర బ్యాంక్ వ్యవహారాల మంత్రి జోసెఫ్ ముదాతలమ్ ప్రకటించాడు.

"భారత్ బూచి" భుట్టో ప్రసంగాల తీరు

బరాన, జనవరి 28

భారతదేశంవల్ల కేవలం తమకు మాత్రమే గాక సింహళంవంటి చిన్న పొరుగు దేశాలకు కూడా ప్రమాదం ఏర్పడిందని, ఆ రాజ్యాలు భావిస్తున్నట్లు బరాసలో పాక్ విదేశాంగ మంత్రి భుట్టో మాట్లాడారు కాశ్మీర్‌లాగానే సింహళాన్నికూడా భారతదేశం స్వాధీనం చేసివేస్తుందని ధ్వనించారు.

భుట్టో మా ప్రభుత్వ పాలనను ప్రతిబింబిస్తున్నారా అంటూ సింహళ ప్రతినిధివర్గం అడ్డు తగిలింది.

భుట్టో మెదలకుండా తప్పించుకొని సింహళ పార్లమెంటు సభ్యు డెవరో ఒకాయన అలా అని రాజా దన్నాడు తన ప్రసంగం రాతపతిలో దిద్దుబాటు చేసుకున్నారు.

రు. 5 ల కరువు భత్యంపట్ల మైసూరు ప్రభుత్వ ఉద్యోగుల నిరసన:

ఆ మొత్తాన్ని నిరాకరించేటందుకు బళ్ళారి ఉద్యోగుల నిర్ణయం

బళ్ళారి, జనవరి 28

మైసూరు రాష్ట్ర ప్రభుత్వం తమ కరువుభత్యంలో రు 5 లు మాత్రమే పెంచినందుకు అసమ్మతి తెలియజేయాలనీ, ఆ మొత్తాన్ని స్వీకరించకుండా త్రిప్పి పంపాలనీ బళ్ళారి జిల్లా ఎన్ జి ఓ ల అసోసియేషన్ నిన్న యిక్కడ తీర్మానించింది

తమ సమ్మెలంతా ఒకబోలేదేన తీరాలి తీసుకోగానే, ప్రభుత్వం పెంచిన ఆ 5 రూపాయల కరువుభత్యం మొత్తాన్ని మనియార్డరు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి త్రిప్పినంపాలని నిర్ణయించారు.

మైసూరు రాష్ట్ర ప్రభుత్వం యిటీవల పెంచిన కరువుభత్యంపట్ల తమ తీవ్ర ఆగ్రహాన్ని తెలియజేస్తూ, నిన్న బెంగుళూరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒక పెద్ద బహిరంగ ప్రదర్శన జరిపారు.

కేంద్ర ఉద్యోగులతో సరిసమానంగా తమ కరువుభత్యం చేయాలనీ, అత్యావశ్యకతగా 25 శాతం భత్యం పెంచాలనీ, యస్, జి ఓల విద్యలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కల్గించాలని వీరు డిమాండు చేశారు

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల మొదటి తేదీ నుండి ఉద్యోగుల కరువుభత్యాన్ని ఐదు రూపాయలు మాత్రమే పెంచింది.

భారత వైదేశిక నీతికి కోసిగిన్ ప్రశంస

రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో భారత ప్రజలకు రష్యా ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 27

భారతదేశం అనుసరిస్తున్న అలీన, శాంతియుత సహజీవన విధానాన్ని సోవియట్ ప్రజలు అమూల్యమైనదిగా పరిగణిస్తున్నారని సోవియట్ ప్రధాని కోసిగిన్ ఉద్ఘాటించారు

భారత రిపబ్లిక్ 15 వ వార్షికోత్సవ సందర్భంలో ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి పంపిన సందేశంలో ఆయన పైవిధంగా పేర్కొన్నారు.

"ఈవిధానాన్ని అనుసరించడంద్వారా భారతదేశం అంతర్జాతీయ రంగంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకొన్నది" అంటూకూడా ఆయన ఆ సందేశంలో వివరించారు

మంగోలియా, ఉత్తర కొరియా పోలెండ్ యుగోస్లావియా, చెకోస్లొవాకియా ప్రధానమంత్రులుకూడా ప్రధానశాస్త్రికి ఇదే సందర్భంలో సందేశాలు పంపారు

గత పదిహేను సంవత్సరాల కాలంలోను భారత, సోవియట్ దేశాల మధ్య స్నేహసంబంధాలు అపారంగా వృద్ధిచెందినవని, పరస్పర ఆర్థిక సహకారం కూడా అయప్రదంగా అభివృద్ధి చెందుతున్నదని, సాంస్కృతిక, శాస్త్రీయ సంబంధాలు గణనీయంగా పెంపొందినవని కోసిగిన్ తన సందేశంలో పేర్కొన్నారు.

ప్రపంచంలో ఈనాడు అనేకదేశాలు అనుసరించిన శాంతియుత సహజీవనవిధానం, వైదిక కూటాలకు దూరంగా వుండాలనే అలీనవిధానం భారతదేశ వైదేశిక నీతికి మూలకందంగా వున్నదని, దానిని సోవియట్ ప్రజలు అమూల్యమైనదిగా పరిగణిస్తున్నారని ఆయన వివరించారు.

భారత ప్రధానికి ప్రజలకు కోసిగిన్ తన సందేశంలో శుభాకాంక్షలు తెలిపారు.

రంగ ప్రదర్శన జరిపారు.

కేంద్ర ఉద్యోగులతో సరిసమానంగా తమ కరువుభత్యం చేయాలనీ, అత్యావశ్యకతగా 25 శాతం భత్యం పెంచాలనీ, యస్, జి ఓల విద్యలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కల్గించాలని వీరు డిమాండు చేశారు

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల మొదటి తేదీ నుండి ఉద్యోగుల కరువుభత్యాన్ని ఐదు రూపాయలు మాత్రమే పెంచింది.

హిందీవ్యతిరేక ఆందోళన విరమించాలి

ప్రధాని శాస్త్రి ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 28

హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని విరమించవలసిందిగా మద్రాసు రాష్ట్ర ప్రజలకు ప్రధాని శాస్త్రి నేడు విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యపై ఒకరి అభిప్రాయాలను మరొకరు అర్థం చేసుకునేందుకు సంభాషణలు జరపాలని శ్రీ శాస్త్రి అన్నారు.

మద్రాసునుండి వస్తున్న ఆత్మహుతుల వార్తలు మనదేశానికి క్రొత్తవని, మనదేశంలోని ఏ ప్రాంతాలలోని ప్రజలైనా అలాంటి కఠినమైన బాధలకు గురికావటాన్ని మనం కోరుకోకూడదని ఆయన అన్నారు

హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించవలసిన వాస్తవిక కారణ మేమిటో తనకు బోధపడటంలేదని, జాతీయ భాష హిందీ అనే సమస్య క్రొత్తదికాదని, అది రాజ్యాంగంలో పేర్కొనబడి, 1950 లోనే నిర్ణయించబడిందని అన్నారు. మనం కొత్త దేమీ చేయటంలేదు. రాజ్యాంగ సూత్రాలకనుగుణంగా మనం చేస్తున్నాం అని శ్రీ శాస్త్రి అన్నారు.

• ఇంగ్లీషు భాషను ఉపయోగించుకోటానికి మద్రాసు కు స్వేచ్ఛఉంది అదిధరంగానే ప్రాంతీయభాషను కూడా మద్రాసువాళ్లు అభివృద్ధి చేసుకోవచ్చు హిందీ నేర్చుకోదలచిన వారు నేర్చుకోవచ్చు. కాని వారు మానివేయవచ్చు. హిందీ ఇతరులపై బలవంతంగా రుద్దబడదని శ్రీ శాస్త్రి అన్నారు.

అమ్రోతి జిల్లాలో రిపబ్లికన్ సత్యాగ్రహం

వందలాది మహిళల అరెస్టు

అమ్రోతి, జనవరి 28

అమ్రోతిజిలాలో ఈవారం రిపబ్లికన్ పార్టీసత్యాగ్రహం ఉద్ధృతమైంది

మొన్న ఒక్కరోజునే యీ జిల్లాలో వివిధ కేంద్రాలలో 466 మంది వలంటీర్లు అరెస్టయినారు వీరిలో 341 మంది మహిళలు.

అహ్మదాబాదులో

అహ్మదాబాద్ నగరంలో శాసనసభా భవనం వరసవాళ్లో అమర్లుతున్న పోలీసు నిషేధాజ్ఞలను ధిక్కరించి పూనేగింపు జరిపిన 176 మంది వాలంటీర్లు నిన్న అరెస్టు చేయబడ్డారు.

బ్రిటన్ ఆసియా ఖండంలో రక్తపాతాన్ని తలపెట్టిందని ఇండొనేషియా విదేశాంగమంత్రి అన్నారు.

ఉల్ బ్రిక్ట్ కైరో సందర్శన

పశ్చిమజర్మనీ దుగ్ధ

బాన్, జనవరి 27

తూర్పు జర్మనీ అధినేత హెర్‌వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ఆహ్వానంపై, వచ్చే నెలలో కైరో సందర్శించ మన్నారన్న వార్త పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నది

తూర్పు జర్మనీ ప్రభుత్వాధి నేతను కైరోకు ఆహ్వానించడం తనకు భేదం కల్గిస్తున్నదని తెలుపుతూ పశ్చిమ జర్మనీ మంత్రివర్గం నేడొక ప్రకటన జారీచేసింది

పశ్చిమ జర్మనీ గుర్తింపును పొందనటువంటి తూర్పు జర్మనీ ప్రభుత్వాధినేతను ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఆహ్వానించడం తమకు సదుద్దేశంలేదనికూడా ఆ ప్రకటనలో పశ్చిమ జర్మనీ మంత్రివర్గం పేర్కొన్నది.

చర్చిల్ చిత్రంతో తపాలా బిళ్ల

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం

లండన్, జనవరి 28

ఈ సంవత్సరంలో చర్చిల్ చిత్రంతో ఒక తపాలా బిళ్లను విడుదల చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది.

బరాస సర్వసభ్యసమావేశం నిన్న విన్‌స్టన్ చర్చిల్ వ్యక్తికి తోహ్లార్పించింది.

పోటీపార్టీకి ప్రభుత్వం కేటాయించిన చిహ్నం

ఎన్నికలలో ఓటర్లను గందరగోళ పరుస్తుందని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శివర్గంఅభ్యంతరం

త్రిచూరు జనవరి 28

పోటీపార్టీకి సుత్తి కొడవలిగుర్తును ఎన్నికల చిహ్నంగా కేటాయించినందుకు ఎన్నికల కమిషన్‌కు అభ్యంతరం తెలియజేస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నిన్న యిక్కడ ఒకతీర్మానంచేసింది

నక్షత్ర తోసహా యీ ఎన్నికల చిహ్నాన్ని ఎలెక్షన్ కమిషన్ పోటీపార్టీకి యిటీవలనే కేటాయించిన విషయం పాఠకులెరిగినదే

ఎన్నికల గుర్తుల కేటాయింపు విషయంలో యింతవరకూ అనుసరించుకూ వచ్చిన పద్ధతికి యిది విరుద్ధంగాఉందని పార్టీ కార్యదర్శివర్గం యీ తీర్మానంలో తెలియజేసింది మొదటి జనరల్ ఎన్నికల సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ గుర్తు యివ్వడానికి కమిషన్ నిరాకరించిన విషయాన్ని యీ తీర్మానం గుర్తు చేసింది.

పోటీ పార్టీకి ఈ గుర్తు యిచ్చినందువల్ల పోలింగ్ సందర్భంలో ఓటర్లకు గందరగోళం యేర్పడుతుందనీ, యిది ఎన్నికల సక్రమ నిర్వహణకు అవరోధ మౌతుందనీ యీ తీర్మానంలో తెలియజేయబడింది.

నాజర్‌తో కాంగో విముక్తి పోరాట నాయకుని చర్చలు

కైరో జనవరి 28

కాంగో ప్రజా విముక్తిపోరాట నాయకుడూ స్వతంత్ర కాంగో అధ్యక్షుడూ అయిన క్రిస్టోఫి గెబెన్యె ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌తో గత రాత్రి సంభాషణలు జరిపారు. స్వతంత్ర కాంగో ప్రభుత్వ విదేశాంగమంత్రి థామస్ కాంజా, ఐక్యరాజ్యసమితి రిపబ్లిక్ ప్రధాని అలీస్వాబ్రీ కూడా ఈ సంభాషణల్లో పాల్గొన్నారు.

కైరోకు గెబెన్యె రాకకు కారణాలను అధికారులు వెల్లడి చేయలేదు

మీకెంతో ప్రియమైన పనామాను పంబరించిన సంగతులు



1 హాయినిగొలిపే పొగనిచ్చుటకు ఏరి కోరి కలిపిన వర్జీనియా పొగాకుల మిశ్రమమే మీ పనామా!

2 అతరగతి బ్రాండ్‌ల అమ్మకంలో అగ్రస్థానం అందుకొని భారత దేశమందంతటా ప్రజాదరణతో పేరుపొందినది మీ పనామా

3 దేశములో ఎక్కువగా దాం భాగములందు వాడబడేది మీ పనామా,

4 ఈనాడు ప్రాముఖ్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్లను ఎన్నో ఏండ్లక్రితమే అమలులోనికి తెచ్చిన మొట్టమొదటి బ్రాండ్ మీ పనామా.

ధూమపానమునకు, బహుళాకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి పనామా

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-58.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT (P) 635 A TL Greens Advtg.

వీనస్ పిక్చర్స్ సమర్పించు అశోక్ మూవీస్
సుమంగళి
తమిళము ఆదుర్తి సుబ్బారావు & నిజాం గోవిందరాజన్
ఈ చిత్రంలో ప్రతి అడుగు బాగా బాగుంది అంటున్నారు ...
నిర్మాతలు, ఆదుర్తి సుబ్బారావు ఎంటర్‌ప్రైజెస్

విశాలాంధ్ర

మత దురహంకార అభివృద్ధినిరోధక ధోరణి

విజయవాడలో వారం రోజులుగా జరిగిన జనసంఘ మహాసభల చర్చలు, తీర్మానాలు, ప్రసంగాలు ప్రతి ఒక్కరూ శ్రద్ధగా పరిశీలించటం, అవసరం

దక్షిణ రాష్ట్రాలలో జనసంఘానికి అంతగా పలుకుబడి లేకపోవచ్చు కాని ఉత్తరాదిన, ముఖ్యంగా మధ్య ప్రదేశ్, రాజస్థాన్ లలోనూ, ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలలోనూ ఈ పార్టీ గణనీయమైన శక్తిగా రూపొందింది. ఇప్పుడు దక్షిణాదికి కూడా తమ అభివృద్ధి నిరోధక సిద్ధాంతాలను వ్యాప్తి చేసేందుకే, వీరు ప్రత్యేకంగా విజయవాడలో తమ మహాసభను జరుపుకున్నారు

తటస్థ వైదేశిక నీతి, మతరహిత లౌకిక దృక్పథం-భారత ప్రజ యావన్మందీ ఆమోదించిన జాతీయ విధానాలు, స్వతంత్ర అర్థికాభివృద్ధి సాధనకు ప్రాతిపదికగా, కీలక పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో నిర్మించటమనే విధానం కూడా దేశ ప్రయోజనాలకు పూర్తిగా అనుగుణమైనది.

ఈ మూడు కీలక విధానాలను అమలు జరపటంలో, నెహ్రూ బ్రతికి ఉన్నప్పుడే ముఖ్యంగా చివరి రోజులలో కొంతతటపటాయింపు, పొరంటమైంది నెహ్రూ అనంతరం, ఏర్పడిన శాస్త్రి ప్రభుత్వం, స్థూలంగా పై విధానాలకు అంటిపెట్టుకొన్నా అనేక సందర్భాలలో పై మూడు అంశాలలోను తీవ్రమైన ఊగిసలాటలను ప్రదర్శిస్తున్నది

ఈ వూగిసలాటలను ఓడించి, పైమూడు విధానాలను మరింత శక్తివంతంగా ప్రభుత్వం అమలు జరపాలని దేశంలోని అభ్యుదయకర, ప్రజాతంత్ర వాదులంతా కోరుతున్నారు. ముఖ్యంగా ఆర్థిక రంగంలో, గుత్తవర్గాలపట లొంగుబాటు ప్రదర్శిస్తున్న ప్రభుత్వధోరణులను ఓడించి మార్పించాలనీ, దేశవ్యాపితంగా గత సంవత్సరం ఆందోళన, పోరాటాలు జరిగాయి ఈ సంవత్సరం కూడా జరగనున్నాయి

కాగా పై మూడు విధానాలను సమూలంగా నిర్మూలించాలని జనసంఘంవంటి పార్టీలు ప్రయత్నిస్తున్నాయి నెహ్రూ పోయినా నెహ్రూ విధానాలపీడ ఇంకా వదల లేదనీ, శాస్త్రి ప్రభుత్వంపై తాము పెట్టుకున్న ఆశలు విఫలమయ్యాయని జనసంఘ మహాసభలో పెక్కుమంది ఆ పార్టీ నాయకులుచేసిన ప్రసంగాలే ఇందుకు తార్కాణం.

గాంధీహత్యకు కారణభూతమైన రాష్ట్రీయ స్వయం సేవక సంస్థకు జనసంఘానికి గల సిద్ధాంత అనుబంధాలు అతి గాఢమైనవని నిజానికి అనేకమంది ముఖ్యులు రెండిటిలోనూ ప్రముఖపాత్ర వహిస్తున్నవారే.

అఖండ భారత్ ఏర్పడాలని ఒకే జాతి, ఒకే భాష, ఒకే సంస్కృతి అనే సిద్ధాంతం అమలు జరగాలని. లౌకిక రాజ్యాంగ ప్రతిపత్తి అను 'పొరపాటు' సిద్ధాంతాన్ని విసర్జించాలని జనసంఘం చేసిన తీర్మానం. జాతీయ దురహంకార, మత విద్వేష ధోరణికి పరాకాష్ఠ, కీలకమైన ఈ భావాన్నే, జనసంఘం తన విధాన ప్రకటనలో "ఏకీకృత మానవతావాదం" అను గౌరవప్రదమైనమాటల చాటున దాచిపెడుతున్నది.

దేశంలో హిందూ. ముస్లిం నమైక్యతకు కాక హిందూ ముస్లిం విభేదాలను రెచ్చగొట్టేందుకే ఈధోరణితోడ్పడుతుంది ఉత్తర హిందూస్థానంలో గత రెండేండ్లలో, పెక్కుచోట్ల పెద్ద ఎత్తున మతకలహాలు ప్రజ్వరిల్లి అమాయకులు పెక్కుమంది హతులైన విషయం మరచిపోరాదు, పాకిస్తాన్ లో మైనారిటీలపై జరిగే అత్యాచారాలకు ప్రతిగా, కలకత్తా, జంషెడ్‌పూర్, లక్నోవంటి ప్రాంతాలలో ఈ మత కలహాలు రెచ్చగొట్టి బద్దాయి భారత దేశ గౌరవ ప్రతిష్ఠలకు, అవమానకరమైన, ఈ అమానుషహత్యాకాండకు "ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే దేశం" అనే దురహంకార సిద్ధాంత ప్రభావం చోదక శక్తిగా పనిచేసిన విషయం మరచి పోరాదు.

వైదేశిక విధానంలో జనసంఘం ప్రతిపాదించే మార్పులు కూడా పై విధంగానే అత్యంత ప్రమాదకరమైనవి.

"అంతర్జాతీయంగా కమ్యూనిజాన్ని అదుపులో పెట్టటమే కాక పశ్చిమ ఆసియాలో తల ఎత్తుతున్న ముస్లిం దేశాలవల్ల కలిగే ప్రమాదాన్ని కూడా" పరిగణనలోకి తీసుకోవాలని జనసంఘ విధాన ప్రకటన తెలియచేస్తున్నది

ఒక వ్యక్తిని, మరొక వ్యక్తి కనుకనే ముస్లింలీగును నిషేధించాలని హిందూ రాజ్యమైన నేపాల్ తో సంబంధాలు పెంచుకోవాలని సూచిస్తున్నారు

జనసంఘవిధానాలను సమగ్రంగా పరిశీలించినట్లయితే ఆ సంస్థ అభివృద్ధి నిరోధక స్వభావం తేలికగానే బోధపడుతుంది.

కాగా జనసంఘం భావాలు కేవలం ఆ సంస్థకే పరిమితమైలేవు

కాంగ్రెసు నాయకత్వంలోనే పెట్టుబడి, ఎంతో కొంత జనసంఘ సిద్ధాంతాలపట్ల సానుభూతి ప్రదర్శిస్తున్నారు కాంగ్రెసు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రజలలో అసంతృప్తి తీవ్రమౌతున్నది ఈ అసంతృప్తి సవకాశంగా తీసుకుని ప్రజలలో ముఖ్యంగా పట్టణ మధ్య తరగతి ప్రజానీకంలో పలుకుబడిని సంపాదించుకొనేందుకు జనసంఘం ప్రయత్నిస్తున్నది భారతీయసంస్కృతి పునరుద్ధరణ అనే నినాదాన్ని తన అభివృద్ధినిరోధక విధానాలకు ఒక ముసుగుగా వినియోగించు కుంటున్నది

దేశంలో పెచ్చుపెరుగుతున్న అభివృద్ధి నిరోధక శక్తుల ప్రాబల్యాన్ని జనసంఘమహాసభలుసూచిస్తున్నాయి. కాంగ్రెసు లోపల, వెలుపల ఉన్న ఈ శక్తులకు వ్యతిరేకంగా సిద్ధాంత రాజకీయరంగాలలో నిర్విరామంగా పోరాడటంతోపాటు, కాంగ్రెసు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించేందుకు కులమత, ప్రాంతీయ విభేదాలను పక్కకునెట్టి, పేదప్రజానీకాన్నంతా సమీకరించటం అవసరం

అట్టి సమైక్య ప్రజా పోరాటాల ద్వారానే, గుత్తవర్గాలపట్ల లొంగుబాటు ప్రదర్శిస్తున్న ప్రభుత్వ విధానాలను మార్పించటం, పట్టణప్రజలలో పలుకుబడిని సంపాదించుటకు ప్రయత్నిస్తున్న జనసంఘం వంటి అభివృద్ధి నిరోధకపార్టీల నిజ స్వభావాన్ని ప్రజలు గుర్తించేంటట్లు చేయటం సాధ్యమౌతుంది

పోటీపార్టీ ఐక్య సంఘటనను ఎలా వెన్నుపోటు పొడిచింది!

శ్రీ గంగాధరన్, శంకుపిళ్ళై, శ్రీ కంరన్ నాయర్ గార్ల వివరణ

తిరువనంతపురం, జనవరి 27

కేరళలో వామపక్ష ఐక్యసంఘటన నిర్మాణానికి విఘాతం కలించింది పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇ ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ తప్ప మరొకరు కాదని వామపక్ష ఐక్యసంఘటన నాయకులు మాజీ ముఖ్యమంత్రి కుంబలాన్ శంకుపిళ్ళై మాజీ స్పీకరు వి. గంగాధరన్ ఆర్ ఎస్. పి. నాయకుడు, పార్లమెంటుసభ్యుడు శ్రీ కంరన్‌నాయర్‌గార్లు స్పష్టం చేశారు

పై నాయకులు ముగ్గురూ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పై విధంగా పేర్కొన్నారు

పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు బుద్ధిపూర్వకంగానే వామపక్ష ఐక్యసంఘటన నిర్మాణానికి విఘాతం కలించారని ఐక్యసంఘటన కన్వీనరు శ్రీ వి గంగాధరన్ విమర్శించారు

పైగా వామపక్ష ఐక్యతకు చిచ్చుపెట్టేస్థితిని ఇరవయ్యో తేదీనాడు పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు చూస్తున్నారనీ, ఈ విధంగావారు ఎవరినీ నమ్మించి మోసగించజాలరనికూడా ఆయన స్పష్టం చేశారు

తిరువనంతపురంలో జనవరి 14 వ తేదీన జరిగిన ఐక్య సంఘటన సమావేశంలో జరిగిన దేమిటి? లోగడ అంతా అంగీకరించిన సూత్రంలో ఒక వాక్యాన్ని జేర్చాలని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు ఇరవయో పటుబట్టడం వల్ల, ఐక్య సంఘటన నిర్మాణ ప్రయత్నాలు భగ్నమైపోయినట్లు శ్రీ నంబూద్రిపాద్ అంటున్నారు. అయితే కమ్యూనిస్టు పార్టీ తదితరులు కొత్తగా జేర్చాలని కోరినట్లు చెప్పబడే ఆ వాక్యం ఏమిటో శ్రీ నంబూద్రిపాద్ ఎందుకు ప్రకటించలేదు అని శ్రీ గంగాధరన్ ప్రశ్నించారు.

ఆ వాక్యాన్ని శ్రీ నంబూద్రిపాద్ వెల్లడించక పోవడంలోనే, ఆయన ద్రోహచింతన వెల్లడౌతున్నదని ఆయన విమర్శించారు

ఎర్నాకులంలో జరిగిన ఐక్యసంఘటన సమావేశంలో అంతా అంగీకరించిన సూత్రాన్ని మార్చాలని నిజానికి ఎవరూ కోరలేదని శ్రీ గంగాధరన్ అన్నారు.

కాంగ్రెసుకంటె అభివృద్ధి నిరోధకమైన లీగ - తిరుగుబాటు కాంగ్రెసు సంఘటన పట్ల ఐక్యసంఘటన ఎలాంటి వైఖరి అవలంబించాలన్న సమస్య ఎర్నాకుళం సమావేశంలోనే చర్చకు రాగా, దీనిని తదుపరి జరిగే తిరువనంతపురం సమావేశంలో చర్చించవచ్చునని శ్రీ నంబూద్రిపాద్ సూచించారు ఆ సూచన ప్రకారం ఆ సమస్య వాయిదా వేయబడినదని శ్రీ గంగాధరన్ పేర్కొన్నారు.

తదుపరి వారానికి తిరువనంతపురంలో జరిగిన ఐక్య సంఘటన సమావేశంలో, ఆ సమస్యను చర్చించడానికి వీలు లేదని శ్రీ నంబూద్రిపాద్ ఎదురు తిరిగారు. దానితో ప్రతిష్టంభన ఏర్పడింది. ఐక్య సంఘటన కన్వీనరు శ్రీ గంగాధరన్ ఒక రాజీ సూచన చేశారు. "లీగ - తిరుగుబాటు కాంగ్రెసు సంఘటనను తన పార్టీ వ్యతిరేకిస్తూ'ందని స్పష్టంచేస్తూ శ్రీ నంబూద్రిపాద్ ఒక పత్రికా ప్రకటన జారీచేయాలి' అనేది ఆ రాజీ సూచన దీనికి కూడా శ్రీ నంబూద్రిపాద్ అంగీకరించలేదు పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకుల బెదిరింపులకు లొంగరాదని ఐక్య సంఘటనలో మిగతా సజీవ ప్రతినిధులంతా నిర్ణయించారు. దానితో శ్రీనంబూద్రిపాద్ సమావేశం నుంచి గబగబా బయటకువెళ్ళి పత్రికా విలేకరులకు సంతోషకరమైన వార్త"ను ప్రకటించారు ఇక ఐక్యసంఘటన అనేదిలేదు పొమ్మన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ ఎన్ని శ్రీరంగ నీతులు చెప్పినప్పటికీ పోటీ కమ్యూనిస్టుపార్టీ ముస్లిం లీగ్ తిరుగుబాటు కాంగ్రెసు, సంయుక్త సోషలిస్టు పార్టీలతో ఒప్పందానికి వచ్చినదన్న నగ్నసత్యాన్ని ఇకెంతమాత్రం మభ్యపుచ్చలేరని శ్రీ గంగాధరన్ అన్నారు.

'కమ్యూనిస్టుపార్టిని దెబ్బతీయడమే వాళ్ల లక్ష్యం'

ఐక్యసంఘటన నిర్మాణానికి విఘాతం కలించడంతానికి బాధ్యత వహించవలసింది పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులేనని ఉద్ఘాటిస్తూ శ్రీ శంకుపిళ్ళై ఇలా వివరించారు:

"రాష్ట్ర ప్రయోజనాలుగాని, దేశప్రయోజనాలుగాని పోటీ కమ్యూనిస్టుపార్టీ కెంతమాత్రం పట్టవేదు. కమ్యూనిస్టుపార్టీకంటే తమపార్టీ బలంగా వుందని విరూపు చూపేవరకూ వారి ఏకైక లక్ష్యంగా వుంది అందుకే వారు ఐక్యసంఘటనకు వెన్నుపోటు పొడిచి వెళ్ళిపోయారు అభివృద్ధి నిరోధకశక్తులన్నికలిసి సృష్టించిన లీగ్ - తిరుగుబాటు కాంగ్రెసు సంఘటనను తాము దక్కినా వ్యతిరేకించబోమని బాహాటంగా ప్రకటించి మరీ ఐక్యసంఘటననుంచి నిష్క్రమించారు. దాదాపు రోజుల క్రితమే పోటీ కమ్యూనిస్టుపార్టీ ముస్లిం లీగుతో లోపాయికారీగా ఒకఒప్పందం కుదుర్చుకొన్న సంగతి మాకు తెలుసు.

"నీవు వాళ్ళతో చేతులు కలిసినంతమాత్రాన లీగు- తిరుగుబాటు కాంగ్రెసులు హతార్తుగా తెల్లవారేటప్పటికి అభ్యుదయకర పక్షులుగా మారిపోవుమనుమ అని నేను శ్రీ నంబూద్రిపాద్‌ను హెచ్చరించాను" అని శ్రీశంకుపిళ్ళై వివరించారు.

తాము కూడా ముస్లిం లీగ్ - తిరుగుబాటు కాంగ్రెసు సంఘటనను వ్యతిరేకిస్తామంటూ శ్రీనంబూద్రిపాద్ జారీచేసినప్రకటనఅంతర్యాన్ని వివరిస్తూ ఆర్ ఎస్. పి. నాయకుడు శ్రీ కంరన్ నాయర్ యిలా విశదంగా విమర్శించారు:

కొన్ని వియోజక వర్గాలలో పోటీ కమ్యూనిస్టుపార్టీ వారు లీగ్ - తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థులను ఎదిరించేటంతో అభ్యర్థులను నిలబెట్టడంద్వారా లీగ్ - తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి తోడ్పడ దానికి సిద్ధపడుతున్నారు అలాంటి నియోజక వర్గాలలో పోటీ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను నిలబెట్టకపోతే లీగ్‌తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థులు తేలికగా తుడిచిపెట్టుకు పోతారు. ఆ సంగతి పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకులకు తెలియనిదికాదు. అందుచేత, పోటీ కమ్యూనిస్టుపార్టీ విజయం లీగ్-తిరుగుబాటు కాంగ్రెసు సంఘటనను ఓడించాలని కోరుతున్న సమయంలో, ఆ పార్టీ మత రహిత అభ్యుదయకర శక్తులతో చేతులు కలిసి తన విజయాలకిని దుజుపుచ్చుకోవాలని శ్రీ కంరన్ నాయర్ సవాలు చేశారు.

కేవలం కాంగ్రెసును ఓడించడం కోసం మాత్రమే తాను ముస్లిం లీగ్‌తో చేతులు కలుపుతున్నట్లు శ్రీ నంబూద్రిపాద్ చెబుతున్న మాటలను ఐక్యసంఘటన నాయకులు నమ్మడం లేదు

ముస్లిం లీగ్‌తో చేతులు కలుపక పక్కన లేకుండానే వామపక్ష ఐక్యసంఘటన 100 స్థానాలను గెల్చుకో గలిగి స్థితిలోవుంది. అలాంటప్పుడు, లీగ్‌తో చేతులు కలపడంలో అర్థం ఏమిటి? అని వారు ప్రశ్నిస్తున్నారు

శ్రీ నంబూద్రిపాద్‌కు ఐక్యసంఘటనకంటే ముస్లిం లీగ్‌యే ముఖ్య మూడు నెలల క్రితం ఆలప్పీలో జరిగిన పోటీ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో లీగ్‌తో పొత్తు పెట్టుకోవాలన్న తీర్మానం 357-3 ఓట్ల మెజారిటీతో నెగ్గింది ఆ తీర్మానాన్ని శ్రీ నంబూద్రిపాద్ అమలుజరుపుతున్నారు ఏది ఏమైనా, శ్రీ దాపక్కి తంగల్ (ముస్లిం లీగు నాయకుడు)కు దేశంలో ఓట్లులవుగాని, బొంబాయిలో భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభను ఆశీర్వదించడానికి వచ్చిన సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు పొనమరోవ్‌కు ఓట్లులేవుగదా! అని శ్రీ నంబూద్రిపాద్ అన్నట్లుగా కూడా వినవస్తున్నది అనిఐక్యసంఘటన నాయకులు ఒకరు వెల్లడించారు.

కమ్యూనిస్టుపార్టిని నాశనం చేయడం తప్ప పోటీ కమ్యూనిస్టుపార్టీకి మరొక లక్ష్య వున్నట్లు కన్పించదనని కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అచ్యుతమీనన్ అన్నారు. దేశం ఏమైపోయినా కాంగ్రెసుయే తిరిగి అధికారంలోకి వచ్చినా ముస్లిం లీగ్ తిరుగుబాటుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా పోటీ పార్టీకి బాధపుట్టినట్లు కన్పించదనని ఆయన విమర్శించారు.

లాలాలజపతిరాయ్

లాల్, బాల్, పాల్ అనుపేర 1920 దశకంలో సుప్రసిద్ధులైన ముగ్గురు నాయకులలో లాలాలజపత్‌రాయ్ ఒకరు దాదాపుగా దరతిలక్, బిపిన్ చంద్రపాలు గారలు మిగతా ఇద్దరు

లాలాలజపత్‌రాయ్ 1865 జనవరి 28 న పంజాబ్‌లోని లూధియానాజిల్లాలోని జగ్రాన్‌లో జన్మించారు. విద్యార్థిగా వుండగా ఆయన ఆర్య సమాజంవైపు ఆకర్షింపబడ్డారు.

1888 లో ఆయన కాంగ్రెసులోచేరి పని చేయ ప్రారంభించారు.

1907 లో ఆయనను బ్రిటిషు ప్రభుత్వం నిర్బంధించి మాండలే జైలుకు ప్రవాసం పంపింది 'నా దేశాంతరవాసం' అ జైలులోనే అనే గ్రంథం రచించారు

జైలునుండి విడుదలైన తర్వాత 1914 లో ఆయన బ్రిటన్‌కు వెళ్లారు అప్పటికే మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. స్వదేశానికి రావటానికి ఆయనకు బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందువలన ఆ యన అమెరికావెళ్ళి అక్కడ ఆరేళ్ళపాటు భారత స్వాతంత్ర్యోద్యమాన్ని గురించి ప్రచారం చేశారు.

1919 లో జరిగిన జలియన్ వాలాబాగ్ దురంతాలు లాలాజీని ఎంతో ఉద్రేక పరిచాయి. వెంటనే ఆయన భారతదేశం తిరిగివచ్చి, కాంగ్రెసు ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించ సాగాడు

1920 లో జరిగిన కలకత్తా కాంగ్రెసు మహాసభకు ఆయన అధ్యక్షుడుగా ఎన్నికైనాడు.

1920 23 సంవత్సరాలలో రెండేండ్లపాటు జైలు శిక్ష అనుభవించారు

1926 లో స్వరాజ్యపార్టీ తరపున కేంద్ర శాసనసభకు ఎన్నికై కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడుగా పనిచేశారు.

1928 లో సైమన్ కమిషన్ భారత దేశానికి వచ్చినపుడు అందుకు వ్యతిరేకంగా లాహోర్‌లో జరిగిన ప్రదర్శనలకు నాయకత్వం వహించారు. పోలీసులు ఆయనను క్రూరంగా కొట్టారు.

ఆ దెబ్బలతోనే, 1928 నవంబరు 17 న మరణించారు.

రాజకీయ నాయకుడుగానే కాక, పత్రికా రచయితగా, సమసంస్కర్తగా లాలాలజపతిరాయ్ ఎనిడ్డిజెబారు "వందేమాతరం" 'ఏపుల్' అను రెండు పత్రికలను కొంతకాలం నిర్వహించారు.

పూర్వరంగం

బురుండీ ప్రధాని హత్య: దాని వెనుకగల పూర్వగాథ

బురుండీ ప్రధాని పియరీఎన్‌జిన్‌డుమ్వే జనవరి 15 వ తేదీన హత్య చేయబడ్డారు. ఈ రాజకీయ హత్య వెనుకగల కథ ఇది:

ఆఫ్రికా ఖండంలో సామ్రాజ్యవాదుల కుట్రలకు అలవాలంగా తయారయిన కాంగో నదీ పరివాహప్రాంతమే బురుండీ వున్నది.

బురుండీకి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి బెల్జియం, అమెరికన్ సామ్రాజ్యవాదుల కుట్రలకు గురయ్యాయి ఈదేశం అనేక చిక్కు సమస్యలకు లోనవుతూ వస్తున్నది.

ఈ దేశంలోని పాలకపక్షమైన యూనిటీ అండ్ నేషనల్ ప్రోగ్రెస్ పార్టీ నాయకత్వంలోని పక్షి మితవాదులను తమ చేతులలో కీలుబొమ్మలుగా చేసుకొనడానికి సామ్రాజ్యవాదులు ఆపసు చేస్తూ ప్రయత్నించడం వచ్చారు

కాంగో దరిద్రతను పోలినట్టివే బురుండీ దరిద్రత కూడా. కాంగోలో పాట్రిస్ లుముంబా హత్య చేయబడినపుడే, బురుండీ జాతీయ యోధుడు ప్రిన్స్‌లూయీ రాగనార్ కూడా హత్య కావింపబడ్డారు ఇప్పుడు తరిగి కొత్త ప్రధాని పియరీ ఎన్‌జెన్‌డుమ్వే హత్య చేయబడ్డారు

కొత్తప్రధాని తన మంత్రివర్గ పట్టుల పేర్లను ప్రకటించిన రోజునే హత్యచేయబడడాన్నిబట్టి, యిది రాజకీయహత్య అని చెప్పవచ్చునని బురుండీ విదేశాంగమంత్రి ప్రకటించారు.

ఈ హత్యకు సంబంధం వున్నదన్న అనుమానంపై ఇంతవరకు మాజీ ప్రధానమంత్రి రవాణాశాఖ మంత్రిని, అనేకమంది ఉన్నతాధికారులను బురుండీ ప్రభుత్వం అరెస్టుచేసింది. వీరందరూ పక్షి మితవాదులే

ఈ హత్య జరగడానికి కొద్దిరోజులముందు బురుండీ పాలకపక్షనాయకుడు ఒకరు తన భయాందోళనలను ఇలా వెల్లడించారు:

"లియోపార్డ్‌విల్లేలో అభివృద్ధి నిరోధకశక్తుల నెగడంతో మా దేశంలోని మా ప్రత్యర్థులు రెచ్చిపోగల అవకాశం లేకపోలేదు"

గత కొందరివారాలలో కాంగోలో పంథ పెంచిన పరిణామాలు, బురుండీలోని మితవాదశక్తులకు ప్రోత్సాహం కలించేవిగా వున్నాయి. బురుండీలో జాతీయైక్యతకు చిచ్చు రగిల్చి, శ్వేత కిరాయి సైనికమూకను ప్రవేశపెట్టడానికి నాందిగా ఈ హత్య జరుపబడి వుండవచ్చు

హూటూతెగల ప్రజలలో అలజడి ప్రారంభమవుతున్నదని, టూట్సీతెగల ప్రజలను బెల్జియన్ల దౌర్జన్య దర్యలకు పురిగొల్పుతున్నారని ఇప్పుడేకప్పుడే వార్తలు వస్తున్నాయి.

దీనిని, పాలిడు" అనే తమ దుష్ట నీతిని సామ్రాజ్య వాదులు బురుండీలోనూ అవలంబిస్తున్నారు కొన్నినెలల క్రితం వారు విద్రోహ షోంబేను వినియోగించి, బురుండీలో క్లిష్టపరిస్థితిని సృష్టి చడానికి ప్రయత్నించారు.

కాంగో అతర్గత వ్యవహారాలలో బురుండీ జోక్యం కలిగి వున్నదని ఆరోపిస్తూ, కాంగోలో స్థిరపడిన బురుండీ దేశీయులను తన్ని తరిమి వేస్తానని షోంబే బెదిరించాడు.

షోంబే సామ్రాజ్యవాదులు బురుండీ దేశీయులను వేటాడటం ప్రారంభించారు. వారి ఆస్తిపాస్తులను కొల్లగొడుతున్నారు వారిని కాన్సెంట్రేషన్ క్యాంపులో నిర్బంధించుతున్నారు.

బురుండీ ప్రధాని హత్య వెనుక షోంబే, సామ్రాజ్యవాద ముఠా హస్తం కలదని స్పష్టంగా తేలుతున్నది

కాంగోనుంచి సామ్రాజ్యవాద శక్తులను తన్నితరిమి వేసినప్పుడే బురుండీ సమస్యల పరిష్కారం కూడా సాధ్యపడుతుందని వేరే చెప్పనవసరం లేదు

"హిందీయేతర రాష్ట్రాల ఆమోదంతో మార్పులు తీసుకొనివస్తాం"

కేంద్ర మంత్రుల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27

హిందీని కేంద్ర అధికారభాషగా చేసినందువల్ల ఎట్టి అనర్థం జరగదోదని, ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదని కేంద్ర హోం శాఖామంత్రి శ్రీ జి. యల్ నందా నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

తామేమి చేసినప్పటికీ, హిందీయేతర రాష్ట్రాల ఆమోద ఎరిత్యంగానే చేస్తామని ఆయన చెప్పారు.

మద్రాసురాష్ట్రంలో ద్రవిడమున్నేత్రకజగం హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని సాగిస్తున్నందువల్ల ఏర్పడిన పరిస్థితినిగురించి ప్రధాని శాస్త్రికి ఇతర మంత్రులకు శ్రీ జి యల్. నందా వివరించారు.

నిన్నటిమండి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంతో హోంమంత్రి అనుక్షణం సంబంధాలను కలిగివుండి ఎప్పటికప్పుడు మద్రాసు పరిస్థితిని తెలుసుకుంటూ వున్నారు. నేటి సాయంత్రం ఆదివ సమావేశాన్నునవరించి మద్రాసులో పరిస్థితి అదుపులోనికి వచ్చినట్లు తెలుస్తున్నది.

పరిస్థితినిఅర్థంచేసికొన్న కారణంగానే ప్రస్తుత ఆందోళన వ్యక్తమౌతున్నదని, ప్రజలు ఈ పరిస్థితిని క్రమంగా అవగాహన చేసికొన్ననాడు ఈ ఆందోళన ఉండబోదని, త్వరలో ప్రశాంత పరిస్థితి నెలకొనగలదని శ్రీ నందా అన్నారు.

హిందీరాని ప్రజలను వస్తవరచే విధంగా ఏదో జరిగినట్లు ఎవరూ భావించనవసరంలేదని హోంమంత్రి అన్నారు హిందీయేతర ప్రజలకు అన్నివిధాలా పరిస్థితిని వివరించేందుకు ప్రయత్నాలు జరుగుతాయని శ్రీ నందా అన్నారు.

కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు ప్రధాని శాస్త్రిని కల్సుకున్నారు నేటి సాయంత్రం ఆయన హోంమంత్రిని కూడా కల్సుకొని సంప్రదింపులు జరిపారు.

కేంద్ర ఆహార, వ్యవసాయశాఖామంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఏ మార్పును తీసికొని వచ్చినప్పటికీ హిందీ యేతరరాష్ట్రాల అభిమతానికి, అభీష్టాలకు అనుకూలంగానే జరుగుతుందనేది గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ విషయాన్నిలోగా శ్రీ నెహ్రూ, హోంమంత్రి నందాలు అంగీకరించారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

త్వరలో మద్రాసును దర్శించ నున్నానని ఆహారశాఖా మంత్రి అన్నారు.

కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్ సింగ్ ప్రధాని శాస్త్రి నేటి సాయంత్రం కల్సుకొని, మద్రాసు రాష్ట్రంలోని శాంతిపరిస్థితిని వివరించారు.

పెదనెక్కొండ గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం

పెదనెక్కొండ, జనవరి 24

వరంగల్ తాలూకా పెద్ద నెక్కొండ గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం శ్రీ వెంకయ్య గారి అధ్యక్షతన జరిగినది. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు 60 మంది వచ్చారు.

వరంగల్లు జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ఎటూక్యా పార్టీ నిర్మాణ సూత్రాలను వివరించారు తదుపరి శ్రీ కోపూరి మానుమయ్య బొంబాయి మహాసభ నిర్ణయాలను పోటీ కమ్యూనిస్టు పార్టీ వారి విధ్వంసకర కార్యకలాపాలను తెలిపారు.

తదనంతరం అరెస్టుచేసిన పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను విడుదల చేయవలసినదిగాను, ఆహార ఉత్పత్తి పరికరాలకు ప్రభుత్వం తగిన సహాయాన్నివ్వాలని కోరారు.

గ్రామములో రైతు సంఘ పత్యత్వం, వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వాలను చేర్పించుటకు తీర్మానించారు.

భద్రాచలం తాలూకాలో ఒక విశేష లెవెల్ పర్యటన విషాహారం తిని మరణించాడు.

నెల్లూరు జిల్లా.

చెరువు లోతట్టుసాగుదారులను ఆదుకోనండి!

ప్రజాసామిక వాదులకు శ్రీ ఎల్లమందారెడ్డి విజ్ఞప్తి

విజయవాడ జనవరి 28

నెల్లూరు జిల్లాలో 15 వేల ఎకరాల చెరువు లోతటు భూములో నిరుపేదలూ, వ్యవసాయ కార్మికులూ సందించుకున్న పంటను కోతకు సిద్ధంగావున్న తరుణంలో జప్తుచేయ తలపెట్టిన ప్రభుత్వచర్యను విరసిస్తూ పార్లమెంటు సభ్యులు, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు అయిన శ్రీ జి ఎల్లమందారెడ్డి నిన్న యిక్కడ ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఆయన ప్రకటలో క్రిందివిధంగా వుంది.

నెల్లూరు, కొవ్వూరు తాలూకాల్లో చెరువు లోతట్టు భూముల్లో వ్యవసాయ కార్మికులూ, పేదరైతాంగం సేద్యం చేసిన 15 వేల ఎకరాల భూమిలో పంట యాభైశాతమూ జప్తుచేస్తున్నదు ప్రభుత్వదర్యకు చాలాఆశ్చర్యం గొల్పుతూవుంది.

"సిద్ధంగావున్న పంటకోతను నైతం అడ్డుకాదులు అనుమతించడంలేదు. దేశం తీవ్రమైన ఆహార సంక్షోభానికి గురవుకున్న ఈ దశలో ఇంకా యెంతయినా నష్టదాయకర ఈ భూములపై ఎకరాకు రు 100 మొదలు నాలుగు వందల రూపాయలవరకు పెనాల్టీలువిధించాడం సాగుదార్లను నిర్దాక్షిణ్యంగా అరెస్టులుచేయడం, కేసులు పెట్టడం జరుగుతూవుంది అధికారుల యీ దర్యవల్ల యింతపెద్దపంట మొత్తంగా నాశనమై పోతుంది. ఇది చాలా దారుణం.

'ప్రభుత్వం తీసుకు టున్న యీ వీభత్స దర్యలనూ అధికారవర్గం విర్లక్ష్యాన్ని నేను తీవ్రంగా నిరసిస్తున్నాను.

"గత 30 సంవత్సరాలుగా యీభూములను వీరు సాగుచేస్తున్నారు పూర్వం యీ చెరువుల ఆయకట్టు క్రింద వుండిన భూములకిప్పుడు పెన్నా పశకం క్రింద సాగుకు నీరు లభిస్తున్నది.

ఈ చెరువుల వల్ల యీ నాడు నీటి పారుదలకు ఎలాంటి ఉపయోగములేదు. వాటి లోతట్టు భూములు చాలా సారవంతమైనవీ, వవస్యాయ యోగ్యమైనవీను, దువ్వూరు, తరుణవాయి. కొడవలూరు చెరువుల క్రిందసాగును రద్దుచేయడం జరిగింది సాగుదారులకు వాటిభూములకు పట్టాలివ్వడమూ జరిగింది.

"1955 లో శ్రీ టెబ్బాద గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగానే యీ చెరువులను ఎత్తివేసే సమస్య చర్చకు వచ్చింది. వ్యవసాయ కార్మికుల ప్రతినిధులూ, రైతుసంఘాల నాయకులూ వారికి వివరించి అభ్యర్థనలకు సమాధానంగా యీ విషయంపై త్వరలో దర్యలు తీసుకోవడం జరుగుతు దని. పట్టాలివ్వటం జరుగుతు దనీ అయనవాగ్దానంచేశారు అయితే అదియీనాటికీ జరగలేదు అయినా రైతాంగం యీ భూములను యిప్పటివరకూ యెలాంటి అడ్డంకీ లేకుండా సాగు

రేడియో

శనివారం, జనవరి 30
శక 1886 ★ మాఘ 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: వందేమాతరం; 6-30 భక్తి గీతం; 6-40 ప్రసారవిశేషాలు 6-40 అం. వా: 6-45 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంగీత శకలం; 7-30 వాద్యబృందం. 8-00 అం వార్తలు; 8-15 ప్రాంతాలు 8-30 చిత్రపు పళ్ళాలదేవి; 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్; 1-00 రేడియో కళాకారులు; 1-30 వార్తలు-వ్యాఖ్యలు, 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 పొమ్మరిల్లు; 3-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; హైదరాబాద్: 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు; 7-30 ఆంధ్రదేశంలోని ప్రసిద్ధ బుద్ధక్షేత్రం శ్రీ వి. హనుమంతరావు ప్రసంగం. 7-40 వల్లెపాట, 7-45 సర్వోదయ (రూపకం) రచన: కె వి ఆచార్య; 8-00 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు; 8-30 ధ్వని రేఖలు; 8-45 లలితసంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం. వా: 9-15 ఆంధ్రమున; 9-25 విరామ సంగీతం; 10-00 ధ్వని రేఖలు; 11-00 అం. వా: 11-05 ప్రసార సమాప్తి-జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 వందేమాతరం; సుప్రభాతం. కార్యక్రమవివరణ; 6-40 అం వా: 6-45 భక్తిరంజని: వి. రేలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం; 7-30 తె. వ్రమీలు; 7-45 సుగంధగీత్. 8-00 అం. వా: 8-15 వి. వలె; 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ); 12-15 హై వి. వలె, 12-30 కార్మికులకు; 1-00 వి. రేలే; 1-30 స్త్రీలకు; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సుగంధసంగీత్; 2-10 ఉ వా: 2-20 దేహల్ మహల్ (ఉర్దూ), 2-55 శ్రోతల ఉత్తరాలకు జవాబుల(ఉర్దూ). 3-90 కన్నడ శ్రోతలకు; 3-15 మరాఠీ శ్రోతలకు; 3-30 బాలానందం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము; 6-20 హైదరాబాద్ వి. వలె; 7-00 తె. వా: 7-15 హైదరాబాద్ వలె; 7-30 చిత్రవీణము; 7-45 వి. వలె; 8-00 హైదరాబాద్ వలె; 8-20 ఉర్దూ ప్రసంగం; 8-30 ధ్వని రేలే; 8-45 తుమాసవిపాటు; 8-50 విరామ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ వా: 9-30 రూపకం (తెలుగు); 10-00 ధ్వని రేలే; 11-00 అం. వా: 11-05 ప్రసార సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

265 5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (8355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదరాబాద్ వలె; 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హైదరాబాద్ ఎ వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 11-45 వయోలిన్; 12-30 హైదరాబాద్ ఎ. వలె; 2-00 వయోలిన్; 2-10 అభంగ భజనావళి; 2-30 నేతి శ్రీరామశర్మ; 3-30 హైదరాబాద్ ఎ. వలె; 4-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 హైదరాబాద్ ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు; 7-30 అధ్యాత్మవాణి - సర్వోదయ; శ్రీ. రామలింగారెడ్డి ప్రసంగం; 7-45 హైదరాబాద్ ఎ. వలె; 8-00 శ్రీ ప్రమీల; 8-45 హైదరాబాద్ ఎ. వలె; 9-15 జానపదగేయాలు; 9-30 హైదరాబాద్ ఎ. వలె; 11-05 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: వందేమాతరం; 6-40 అం. వా: 6-45 మ. ఎ. వలె; 7-00 తె. వా: 7-15 సుప్రభాతం; 7-30 మ. ఎ. వలె; 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)
41 90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 1-00 మ. ఎ. వలె, 1-30 అం. వా: 1-40 గీతమంజరి; 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

5-30 పిల్లలకు (తమిళం); 6.20 పిల్లలకు (ఆంగ్లం), 6-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం. 6-50 అం. వా: 6-55 మ. ఎ. వలె 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్య బాబ్రెలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ; (తమిళం) 6-35 వయోలిన్; 7-00 తె. వా: 7-15 సంగీతమాలా; 7-30 అదుబోదయం (తె. రేలే); 8-00 మ. ఎ. వలె; 8-30 ఎం. ఎస్. మందారవరదన్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా 9-15 ఆంగ్లమున; 9-30 ఆంగ్లప్రసంగం; 9-40 విరామసంగీతం; 9-45 పాశ్చాత్యసంగీతం; 11-00 అం. వా: 11-05 ప్రసార సమాప్తి - జనగణమన.

గుంటూరు పొగాకు పరిశ్రమకు సోవియట్ చేస్తున్న సహాయం

మద్రాసులోని సోవియట్ వ్యాపార కార్యాలయ కమిషనర్ ప్రసంగం

గుంటూరు, జనవరి 28

భారతదేశం చేసే మొత్తం పొగాకు ఎగుమతులలో 50 శాతం పైన సోవియట్ కొనుగోలు చేస్తున్నదని, ఉభయదేశాల మధ్య వాణిజ్యసంబంధాలు మరింత పెరగటం ద్వారా పరస్పర సహకారం, స్నేహం వృద్ధి కాగలవని సోవియట్ వ్యాపార కార్యాలయ కమిషనర్ ఓలినిక్ నే డిక్కడ ప్రసంగిస్తూ అన్నారు

గుంటూరు హోటళ్ళులో మాన్ ఖాన్ అండ్ మహబూబ్ ఖాన్ పొగాకు కంపెనీ భవనాలను రిబ్బన్ కటింగ్ మెషిన్ ప్లాంటు, ఆ ఏ ను ప్రారంభించి, గెస్టు హౌసులకు మద్రాసులోని సోవియట్ వ్యాపార కార్యాలయ కమిషనర్ ఐ. టి ఓలినిక్, 26 వ తేదీ ఉదయం గం॥ 10.30 లకు ప్రారంభోత్సవం చేశారు.

ఓలినిక్ గారితోకూడా సోవియట్ వ్యాపార ప్రతినిధులు టూటో, దేవదార్‌రాజా, అరీవాగార్లు కూడా వచ్చారు.

సోవియట్ అతిథులకు కంపెనీ ద్వారం వద్ద నులేమాన్ ఖాన్ మహబూబ్ ఖాన్, రహిమాన్ ఖాన్, మహమ్మద్ ఖాగార్లు స్వాగతం చెప్పి, పూలమాలాలంకృతులను చేశారు.

దాదాపుదా చేసుకల మధ్య భవనాలకు ప్రారంభోత్సవం జరిగింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్షులైన శ్రీ వై కె. యస్. ప్రకాసరావుగారు అధ్యక్షత వహించారు

చిరంజీవి శ్రీ. విశ్వనాథ్ ప్రార్థనతో సభ ప్రారంభమైనది.

నులేమాన్‌గారు, ప్రధాన అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు.

వర్తక కర్మూరపు రామకృష్ణమూర్తి డి యస్ మూర్తి, చేబ్రోలు హనుమయ్య (మున్సిపల్ చైర్మన్, కాపనసత్యయ్య)గార్లు పొగాకు పరిశ్రమను గురించి ప్రసంగించారు.

తర్వాత ప్రధాన అతిథి శ్రీ ఓ లినిక్ ప్రసంగించారు;

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు:

మీ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో మీతో కలసి ఉండడం మా కెంతో ఆనందంగా ఉంది, నులేమాన్ ఖాన్, మహబూబ్ ఖాన్‌గార్లచే నిర్మింపబడిన కొత్త భవనాలు, ప్లాంటు కార్యాలయం. అతిథి భవనాలకు ప్రారంభోత్సవం జరిపే కార్యక్రమంలో మేం పాల్గొనే అవకాశం కల్పించిన నిర్వాహకులకు, మీ అందరికీ నా సహచరుల తరపున, నా తరపున హృదయపూర్వక కృతజ్ఞత తెలుపుతున్నాను ఈ సందర్భంలో మీతో కొద్దిమాటలు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు మా ధన్యవాదాలు.

అనేక సంవత్సరాలుగా మాస్కోలోని V/o రాష్ట్రో ఎక్స్‌పోర్టుకు ఈ సంస్థ పొగాకును సరఫరాచేస్తున్నది. మా వాణిజ్య సంస్థ అయిన V/o రాష్ట్రో ఎక్స్‌పోర్టుతో ఈ సంస్థకుగల వ్యాపార సంబంధాలు కారణంగానే ఈ సంస్థ ఇంత అభివృద్ధిచెందటం, విస్తృత సమ్మేళనం సాధ్యమయిందనిచెప్పటం ఉచితంగా ఉంటుందని భావిస్తున్నాను.

భారతదేశంలోని ఈ ప్రాంతంలో మాదేశం పొగాకుకొనుగోలు చేయటం అంత కంటకు ఎక్కువ అవుతున్నదని మీ కందరికీ తెలుసు. గత రెండు సంవత్సరాలలో పొగాకు కొనుగోలుచేసే దేశాలలో సోవియట్ దే అగ్రస్థానం, భారతదేశంనుండి సోవియట్ కొనుగోలు చేసిన పొగాకు.

1960	3 700	టన్నులు
1961	6800	,,
1962	18000	,,
1963	19000	,,
1964	36 500	,,

1964 సంవత్సరంలో మేంకొన్నపొగాకు అంతకుముందు సంవత్సరంలోకొనుగోలుచేసిన దానికి రెండింతలు ఉన్నది. భారతదేశంచేసే మొత్తంపొగాకుఎగుమతులలో అదిసగం శాతంపైన ఉన్నది. క్రిందటి సంవత్సరం ఈ ప్రాంతంలో పొగాకు విరుదంకాక నిల్వ ఉండిపోయినప్పుడు మన ఉభయదేశాల మధ్యగల ఒప్పందంలో నిర్దేశింపబడినదానికంటె రెండింతలు అదనపు సరుకును కొనుగోలు చేసేందుకు మేముముందుకు వచ్చి, పొగాకు ఉత్పత్తిదారులకు వ్యాపారస్థులకు సహాయపడ్డాము.

మన ఉభయదేశాలమధ్య వాణిజ్యం ఒక సక్రమ ప్రకారం అభివృద్ధి చెందుతున్నది.

మన దేశాల మధ్య వాణిజ్యం స్థిరరూపం దాల్చటానికి, సక్రమ ప్రకారం ఎగుమతులు చేయటానికి సక్రమ ప్రకారం వివిధ రకాల వస్తువులను ఉత్పత్తి చేయటానికి ఈ పద్ధతి ఉత్తమమైనది

మన ఉభయ దేశాలమధ్యగల వాణిజ్యం లోని ప్రత్యేక విషయం మీ అందరికి తెలిసినదే, అది రూపాయి మార్పిడిలోనే జరుగుతున్నది, ఆ విధంగా ఈ దేశంలో సోవియట్ యూనియన్ అమ్మకాల ద్వారా లభించిన సొమ్మును ఇక్కడే మీ దేశంనుండి వివిధ రకాల ఉత్పత్తులను కొనేందుకు వినియోగించుతున్నాం.

భారతదేశం, సోవియట్ యూనియన్‌ల మధ్య విదేశ వాణిజ్యం పెరుగుదల రేటు మొత్తం భారతదేశ విదేశ వాణిజ్య రేటును మించిపోయింది. గత 5 సంవత్సరాలుగా భారత సోవియట్ దేశాలమధ్య వాణిజ్యం సంవత్సరానికి 24 శాతం చొప్పున పెరుగుతుంటే భారత విదేశ వాణిజ్యం సగటున సంవత్సరానికి 8.4 శాతం మాత్రమే పెరుగుతున్నది.

భారత సోవియట్ వాణిజ్య సంబంధాలు మనం సమీక్షించుకొన్నట్లయితే, అది ఏవిధంగా పెరిగిందో తేలికగానే స్పష్టం కాగలదు, 1953 లో మన ఉభయ దేశాలమధ్య వాణిజ్యం కోటి రూపాయలుంటే 10 సంవత్సరాలలో 100 రెట్లు పెరిగింది. అంటే 1963 సంవత్సరంలో రు 100 కోట్లమేరకు వాణిజ్యం సాగుతుంది. 1964 సంవత్సరంలో మనఉభయ దేశాలమధ్య వాణిజ్యం రు 153 కోట్ల మేరకు పెరగటంతో భారతదేశ విదేశ వాణిజ్య భాగస్వాములలో సోవియట్ మూడవ స్థానాన్ని ఆక్రమించింది 1965 సంవత్సరంలో, ఈ మధ్య స్థితిలో చేసుకున్న ఒప్పందం ప్రకారం మన వాణిజ్యం మరో 25 శాతం పెరుగుతుంది

ఈ ఒప్పందంపై సంతకాలు చేస్తూ మన ప్రతినిధులు, ఈ మూడు సంవత్సరాలలోను దీనిని రెండింతలు చేయాలని కూడా అన్నారు అనగా 100 కోటలుంది 1968 సంవత్సరం నాటికి 210 కోట్లకు పెంచాలన్నమాట తీరా ఎరితాలను బట్టి చూస్తే 1968 కు చేసుకొన్న ఒప్పందం 1965 కే పాదించడగుతున్నాం

మీ దేశంలో బిలాయ్ ఉక్కు కర్మాగారం రాంచి యంత్ర పరికరాల ఫ్యాక్టరీ పెక్స్ పెల్ యంత్ర పరిశ్రమ పంపు కంప్రెసర్ పరిశ్రమ రోలర్ బియరింగ్ పరిశ్రమ, హిందూస్థాన్ పైప్స్ ఫాక్టరీ, జరోనీ కొయారీ మానె కుట్టి కర్మాగారాలు తదితర పారిశ్రమల నిర్మాణానికై సోవియట్ తన పూర్తి సహకారాన్ని అందచేస్తున్నది. వీటితోపాటు భారీ ఇంజినీరింగ్ పరికరాలను, ట్రాక్టరులను, బుల్‌డోజర్లను కూడ సోవియట్ సప్లయి చేస్తున్నది.

1965 ఫిబ్రవరిలో భారత - సోవియట్ ఆర్థిక సాంకేతిక సహకార 10 వ వార్షికోత్సవం జరుగనున్నది. 10 సంవత్సరాలనాడు సోవియట్ సహాయంతో బిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని మా దేశం నిర్మించటం ప్రారంభించింది. ఇప్పుడు మీ సహాయంతో బొకారో ఉక్కుకర్మాగారం నిర్మించనున్నారని మీ అదరికీ తెలుసు. ఈ రెండు బ్రహ్మాండమైన పరిశ్రమల నిర్మాణానికి సంబంధించిన మధ్యకాలంలో 40 ఆదునిక పరిశ్రమలను సోవియట్ ప్రజల స్నేహసహకారాలతో భారతదేశం నిర్మించుకొంటుంది

భారతదేశ వ్యవసాయక్షేత్రాలను, ప్రాజెక్టులలోను పెద్ద సంఖ్యలో సోవియట్ వ్యవసాయ యంత్రాలను, డ్రిల్లింగ్ సామగ్రిని ఉపయోగించుకుంటున్నందుకు నేను నిజంగా గర్వపడుతున్నాను. భారతదేశ వ్యవసాయ క్షేత్రాలలో నేడు 9 వేల ట్రాక్టర్లు పనిచేస్తున్నాయి వాటిలో చాలభాగం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న విషయం మీకు తెలిసినదే.

వర్తమాన దేశాలలో సోవియట్ సాగిస్తున్న వాణిజ్యంలో భారతదేశానికి అగ్రస్థానమున్నది, మన ఉభయ దేశాల సుస్థిరగల వాణిజ్యంలో దక్షిణ భారతదేశం ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నది.

1964 లో సోవియట్ సప్లయిచేసిన వాటిలో 35 శాతం దక్షిణ భారతదేశంనుండి ఎగుమతి చేసినవే.

భారత, సోవియట్ ప్రజలమధ్య స్నేహాన్ని మరింత పటిష్టం చేసేందుకు పైన పేర్కొన్న వస్తు ఎంతో దోహదం చేస్తున్నవి. వాణిజ్యాలలో ఉభయ దేశాలు అందించుకు టున్న పరస్పర సహకారం, మన ఉభయ ప్రజలమధ్యగల పరస్పర విశ్వాసాన్ని, స్నేహ సంబంధాలను మరింత వృద్ధి చేస్తున్నది.

నా ప్రసంగాన్ని ముగించేముందు ఈ సదవకాశాన్ని కల్పించినందుకు మీకు మరోసారి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

నులేమాన్ ఖాన్, మహబూబ్ ఖాన్ సంస్థ మరింత అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాను.

తర్వాత అధ్యక్షులు, ప్రసంగిస్తూ, పొగాకు నాణ్యత, నిర్ణీత ప్రమాణములు తగు విధంగా కాపాడుటకు తర్కలు తీసుకోబడతాయని హామీ ఇచ్చారు.

శ్రీ రహిమాన్ ఖాన్ వందన సమర్పణ చేశారు.

శ్రీమతి పరోజనీదేవిగారి జనగణమన జాతీయగీతతో సభముగిసింది. తర్వాత విందు జరిగింది.

సరైన శిస్తు రశీదులు కౌరతై నిరాహార దీక్ష సంకల్పం

వరంగల్, జనవరి 27

వరంగల్ జిల్లా కమ్యూనిస్టునమిత్ర కార్యాలయంనుండి శ్రీ కోపూరి హనుమయ్యగారిలా వ్రాస్తున్నారు:

వరంగల్ జిల్లా ములుగు తాలూకా ఏటూరు నాగారం మంగపేట పరియాలో పనిలేని పట్వారీలు ఒక వద్దతి లేకుండా శిస్తు వసూలు చేయుచున్నారు ఈ ప్రాంతంలో కొండకాతి వారలగు గోండ్రు, లంబాడి మొదలగు వెనుకబడ్డ జాతులవారు నివసిస్తున్నారు ఈ రైతాంగం కనీసం 5 మొదలు 30 సంవత్సరములుగానూ, ఆ పైగాను భూములు సాగు చేయుచున్నారు అయితే శిస్తు వసూలుకొచ్చుచున్న రశీదులు చాలా అస్తవ్యస్తరహితముగా యున్నవి. రశీదుమీద వేసే సర్వే నెంబరు సంవత్సరాని కొక నెంబరు మార్చుతూ రశీదు లిచ్చుచున్నారు కొంతమందికి అసి కూడా లేవు ఈ వద్దతి శిస్తు వసూలు రైతాంగానికి భూమిపైన యెలాంటి అధికారాన్ని కలుగజేసేదిగా లేవు ప్రభుత్వం వారు వెంటనే కదలి వారి భూములు సర్వే చేసి సాగుదారీగా వారిని గుర్తిస్తూ, వారికి వివరాలతో రసీదులు యివ్వవలసినదిగా మనవిచేయుచున్నాను. అంతేకాదు ఇప్పుడు వసూలు చేయుచున్న పద్ధతి మాత్రం వసూలైన మొత్తం ప్రభుత్వ ఖజానాకు జమ కావటంలేదనే అనుమానం కలుగుచున్నది కాన ప్రభుత్వం వెంటనే యీ ప్రాంత రైతాంగానికి కనీస సౌకర్యాలు హక్కులను కలుగచేయని యడల ప్రభుత్వ కార్యాలయాల దగ్గర నిరాహారదీక్ష ప్రారంభింపగలనని మనవిచేయుచున్నాను."

విజయవాడ స్కౌట్స్, గైడ్స్ ప్రదర్శనలు

విజయవాడ జనవరి 27

కృష్ణాజిల్లా భారత్ స్కౌట్సు, గైడ్సు సంస్థ ఆధ్వర్యమున శ్రీ టి. యస్. యస్ శర్మ, అసిస్టెంటు స్టేటు ఆర్గనైజింగ్ కమిషనర్ నాయకత్వమున జనవరి 26 సాయంత్రం విజయవాడ మునిసిపల్ ఆఫీసు ఆవరణలో 15 వ భారత రిపబ్లిక్ దినోత్సవము జరిగింది. ఈ సమావేశమునకు మునిసిపల్ చైర్మన్ శ్రీ యస్ యం. ఎ ఖుద్దూస్ గారు అధ్యక్షత వహించారు. డాక్టర్ జి.వి.రావు దక్షిణామూర్తి ఉత్సవమును ప్రారంభించారు.

మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎ. నాసుదేవరావుగారు కలెక్షణ పొందిన మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులకు యోగ్యతా పత్రము బిచ్చారు.

విపిన్ ఆజరయ్య హైస్కూలు, సి. వి. ఆర్. జి. యం. హైస్కూలు, గాంధీజీ మునిసిపల్ హైస్కూలు గైర్లు, బ్రాడ్పు బుల్‌బుల్ మొత్తం 250 మంది, 18 మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలలోని 34 కబ్ పాక్షాలకుచెందిన 750 మంది బాలబాలికలతో వివిధ తళాలైన పైజ్ఞానిక సంబంధమయిన చిత్ర విచిత్ర వస్తువులతో ప్రదర్శనలివ్వాడు.

విజయవాడలో ప్రదేశ్ రైస్‌మిల్లర్సు - ధాన్యవ్యాపారుల సభ

విజయవాడ, జనవరి 27

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని రైసుమిల్లర్సును, ధాన్యవ్యాపారులను ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను త్వరలోనే అమలులోకి రాబోవు కొత్తరైస్ మిల్లింగు విధానమును గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల ప్రస్తుత చట్టాలను అమలుపరచుటలోని పాడకూడదు మలను గురించి దర్శించుకొనుటకు విజయవాడలోని కృష్ణాజిల్లారైస్, అయిలమిల్లర్సు అసోసియేషన్ భవనములో జనవరి 31 ఫిబ్రవరి 1వ తేదీలలో ప్రదేశ్ రైసు మిల్లర్ల ధాన్యం వ్యాపారుల అత్యవసర సమావేశం జరుగుతుంది దీనికి రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు-ధాన్యవ్యాపారులు రావాలని కన్వీనర్లు శ్రీయుతులు డుగ్గిరాల రామకోటయ్య, ఏలేటి నారాయణమూర్తి, కలకొండ ధర్మారావు, తాళ్లూరి గురుమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు గార్లు ప్రకటిస్తున్నారు

హిందీ వ్యతిరేకోద్యమంలో స్వతంత్రపార్టీ కుచ్చిత పాత్ర

మద్రాసు సభలో శ్రీ కామరాజ్ హెచ్చరిక

మద్రాసు, జనవరి 27

మద్రాసు జిల్లా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవాలలో భాగంగా బ్రిప్లికేన్ బీచ్‌లో ఏర్పరచబడిన బహిరంగసభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ, దేశంలోస్వావలంబనాన్ని నిర్మించేటందుకు పూనుకొన్న కాంగ్రెసును దెబ్బ కొట్టడానికై దేశంలోని అభివృద్ధి విరోధకులూ, స్వార్థ ప్రయోజనపరులూ భాషా సమస్యను ఒక పరికరంగా వుపయోగిస్తున్నారని అండించారు.

హిందీ అంటే బెదురు పుట్టిస్తున్న ద్రవిడ మున్నేత్రకజగంవారి దేశాభిమానం అనుమానాస్పదమయినదనీ, విద్యార్థిలోకం ఈవిషయాన్ని గమనికలో వుంచుకోవాలనీ అయన అన్నారు.

'హిందీని బలవంతంగా రుద్దే ప్రమాదం లేదు తమిళానికి ప్రమాదం లేదు రాదు హిందీతోపాటు ఇంగ్లీషు కూడా దాలాకాలం అమలులో వుంటుంది.'

విన్న రాష్ట్రంలో జరిగిన హిందీ వ్యతిరేకాందోళనను పేర్కొంటూ ఆ విధమైన కార్యక్రమం విచారకరమని శ్రీ కామరాజ్ అన్నారు.

దక్షిణాది ప్రజలను హిందీకి వ్యతిరేకులుగానూ, ఉత్తరాది ప్రజలను ఇంగ్లీషుకు వ్యతిరేకంగానూ రెచ్చకొడుతూ స్వతంత్ర పార్టీ కవటనాటకం నడుపుతూంది."

హిందీని గూర్చి రాష్ట్ర ప్రజల మనోభావాలను కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సరిగ్గా తెలపలేదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి చేసిన ప్రకటనను పేర్కొని శ్రీ కామరాజ్ ఇలా అన్నారు.

"స్వతంత్రపార్టీవారి అఖిల భారత సమావేశం జరిపించి దానిలో హిందీ వ్యతిరేక తీర్మానాన్ని శ్రీ రాజగోపాలాచారి ఆమోదింపచేయగలుగితే చూస్తా."

హిందీ రాకపోవడంవలన ఉద్యోగం లభించని పరిస్థితి ఎవరికేనా తటస్థపడితే ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళమనీ, అయన దానికి పరిహారం చూస్తారనీ శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ కామరాజ్ పునర్వ్యాపారికి ముందు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రసంగిస్తూ పరిరోజులక్రితం ద్రవిడ మున్నేత్ర కజగం నాయకులు నగరంలోని కాలేజీలన్నింటినుంచి విద్యార్థి ప్రతినిధుల నాహ్వానించి ఒక హోటలులో విందు ఏర్పాటు చేశారనీ అక్కడ వారికి హిందీ వ్యతిరేక ప్రదర్శనలు జరుపవలసిందిగా ప్రోత్సాహం ఇచ్చారనీ అన్నారు.

వారి ప్రదారాలకి విద్యార్థులు మోసపోవద్దని హెచ్చరించారు.

హిందీని దదవవలసిందని ఎవ్వరినీ నిర్బంధిచడం జరగదనీ, అయితే దానిని దదవటం విద్యార్థులకే వుపయోగకరమనీ అన్నారు.

కడపజిల్లా పరిషత్

(కడప రేడియో తరువాయి)

పోతున్నాయని. ఆ ప్రాంతంలో ప్రవహిస్తున్న కుందునదిమీద మూడు వంతెనలున్నప్పటికీ ఇరువైపుల రోడ్లులేక విరుపయోగంగా నది వున్నదని చాలాకాలంగా ఈ దుస్థితి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నప్పటికీ ప్రయోజనం కన్పడటం లేదని తీవ్రంగా ఏకముఖంగా విమర్శించారు దానిపై ఇంజనీరు సమాధానమిస్తూ ప్రభుత్వం ఇచ్చిన 5 లక్షల రూపాయల గ్రాంటులో కొత్తరోడ్ల నిర్మాణానికి రు 1 లక్ష కేటాయింపు వున్నదని అమేరకు ఈ ప్రాంతంలో కొత్తరోడ్ల ఏర్పాటుకు పరిశీలిస్తామని చెప్పారు

విమర్శలు తప్పించుకొనేందుకు అధికారుల సాకులు

ఆ సమయంలో కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైరుహాజరై నవియ పరిషత్ చైర్మన్ గమనించి, వారి పై జరిగిన మ దలిస్తూ ఈ ధోరణి జిల్లా పరిషత్ పరిషత్ సభ్యులు పూర్తిగా అర్థం చేసుకొని సరళత నిచ్చేందుకు తోడ్పడదన్నారు. గైరుహాజరైన ఒక శాఖ అధికారి వ్రాసినవిన కుంటి సమాధానం కూడ సభ్యులకు చదివి వినిపించారు. అందులో ఆదినం కలెక్టర్ అధ్యక్షత క్రింద జరిగే ఆర్ టి ఎ సమావేశానికి పోవలసి వున్నందున రాలేకపోతున్నానని వుంది. కాని కలెక్టర్ ఆ రోజున జిల్లా పరిషత్ సమావేశంలోనే వున్నారు: ఈ తప్పుడు వ్రాతలకుతుల్యుడు ఆశ్చర్యపడ్డారు అధికార్ల ఈ వైఖరి అనధికార సంస్థలయిన దళ వారికున్న నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నదని. ఇటువంటి వారిపై పరిషత్ ఒక తీర్మానం చేయవలసి వుంటుందని శ్రీ ఈశ్వరరెడ్డిగారన్నారు. కొద్దిమంది అధికార్లు వ్రాతమూలకమైన రిపోర్టులను కూడ మనడం లేదని, అందువల్ల పరిషత్ వారి కాపీలను సభ్యులకు ముందుగానంపి వారు దర్శించుకు తయారై వచ్చేందుకు తోడ్పడలేక పోతున్నదని. ఇప్పటినుండి అటువంటి జాప్యం జరగకుండా చూడాలని చైర్మన్ గట్టిగా హెచ్చరించారు.

విషమించి పోతూన్న ఆహార పరిస్థితి

మరుసటి దినం జిల్లా కలెక్టర్ శ్రీ సుందరేశన్‌గారు ఆహార పరిస్థితిపై వివేచన ఇస్తూ, గత సంవత్సరం ఆగస్టునుండి అక్టోబరువరకు ఏర్పడిన గడ్డుపరిస్థితి నాలుగువేల టన్నుల ధాన్యాన్ని ఇతర జిల్లాలనుండి దిగుమతి చేసుకోగలిగామని, అదిలో వర్తకులు కొంత సహాయపరికరణ చేసినా తర్వాత కొన్ని దర్యలవల్ల ప్రభుత్వంతో సహకరించిరానిరని తెలిపారు ప్రస్తుతం కష్టకాలందాటి మెరుగైన పరిస్థితిలో వున్నామని, కాన చౌకదుకాణాలు ఫిబ్రవరి 1 నుండి రద్దుచేస్తామని, మున్ముందు ధాన్యసేకరణక్రింద ఈ జిల్లాలో అయిదువేల టన్నులను కంట్రోలు ధరలకు కొనవలసి యున్నదని యిందులో కొంతభాగంయిచ్చుటనే నిల్వ చేయవలసిన అవసరాన్నిగూర్చి రోడ్డుకు తెలియజేస్తామన్నారు. ఈ ధాన్యం, దేశరక్షణ నిబంధనలు వుపయోగించవలసిన పరిస్థితి రాకుండా బహిరంగా, సేకరించబడేందుకు సభ్యులు, గ్రామ పెద్దలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దానిపై శ్రీ ఈశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ ఆహార సమస్యను పరిష్కరించుటలో ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని నూరు చొక్కదిపోలను రెవెన్యూమంత్రి వాగ్దానంచేసి కడకు రెండు మునిసిపాలిటీలలో మాత్రమే 14 బాక్సిపోలు పెట్టి 4 వేల కుటుంబాలకు మాత్రమే ధాన్యం ఇవ్వగలిగారనీ. మిగతా 18 లక్షల జనాభావున్న తాలూకా కేంద్రాల విషయంగాని, నూర్లకొంది గ్రామాల విషయంగాని ప్రభుత్వం ఎట్టి శ్రద్ధ తీసుకోక చీకటి బజారుకి దారితీసిందన్నారు ప్రస్తుతం కొత్తపంట రాకవలన ధాన్యం దొరుకుతున్నప్పటికీ అది ప్రభుత్వము నిర్ణయించిన రేట్లకు ఏ దుకాణంలోనూ కూడ అమ్మకం జరుగుట లేదన్నారు దక్కెర, గోధుమ సప్లయి విషయంకూడ ప్రభుత్వం అవలంబే అప్పుడు నేకరణ విధానంలోని అసక్తవకల, మూలకంగా వాటిని వ్యాపారస్థులు ఎక్కువ ధరలకు దొంగగా అమ్ముతున్నా అధికార్లు తెలిసి పూనుకుంటున్నారని కూడ విమర్శించారు కనగ, కందిపప్పుల పరిస్థితి చాలా చాలా ఘోరంగా వుందని, పూహందానికి కూడ వీలు లేనంత ఎక్కువగా వీటి ధరలు మండి పోతున్నాయని, వీటిని దిగుమతి చేయడానికి కలెక్టర్ వెంటనే ప్రయత్నించాలని కోరినారు. ప్రొద్దుటూరులో దక్కెర, గోధుమ చిల్లర వంపకాన్ని పూర్తిగా ఆక్కడ వున్న కో ఆపరేటివు స్టోర్సుకు అప్పజెప్పి ప్రజల బాధలను తీర్చాలని చెప్పారు

మరికొంత మంది సభ్యులు దక్కెర పరిస్థితి చాలా గడ్డుగా వుందనీ. సబ్సిడీ ఇంజన్లు వగైరా నిర్ణీత ధరలకు రైతులకు అందచేయడం ద్వారానే ప్రభుత్వం రైతుల నుండి బద్రికంగా రేటు ప్రకారం ధాన్యాన్ని తీసుకోవడం సాధ్య మవుతుందనీ అన్నారు.

బోర్డులు ప్రదర్శించలేదని 300 కేసులు పెట్టారట

వీటికి కలెక్టర్ సమాధానమిస్తూ ధరలను తెలిపేబోర్డు ప్రదర్శించని కారణాన 300మంది వర్తకులపై కేసు పెట్టామనీ, ఎక్కువపైకి అటు వంటిబోర్డు కట్టబడలేదో విల్లుల క్రమంగా ఇవ్వబడనో ప్రజలు వెంటనే రిపోర్టు చేసితమతో సహకరించాలని దుకాణాలను తనిఖీ చేసేందుకు కూడ తహశీల్‌దార్లను, డిప్యూటీ

హెచ్చుధరకు సరుకుల మైవారిపై ప్రభుత్వాధికారుల 'దయార్ద్రత'

కడపజిల్లా పరిషత్ సభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఈశ్వరరెడ్డి నిశిత విమర్శ

శనగ, కందిపప్పు ధరలు ఇండిపోతున్నాయనీ వాటి దిగుమతి అవసరమనీ హెచ్చరిక

కడప జనవరి 26

కడపజిల్లాలో 100 చౌకడిపోలను పెట్టుతామని రెవిన్యూమంత్రి వాగ్దానంచేసినా, పెట్టిన 14 డిపోలనుకూడా ఫిబ్రవరి 1 నుండి తీసేస్తున్నామని కలెక్టరు చేసిన ప్రకటనపై, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి (ఎం పి) గారు నిశితంగా విమర్శించారు హెచ్చుధరకు సరుకులనమ్ముతున్న వ్యాపారస్తులపట్ల అధికారులు తెలిసీ పూరుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా శనగ, కందిపప్పుల ధరలు అమితంగా పెరిగిపేదలు కొనలేనంతగా మండిపోతున్నాయన్నారు

ఈ నెల 18, 19 తేదీలలో కడప జిల్లా పరిషత్ సమావేశం చైర్మన్ శ్రీ డి ఎస్ రెడ్డి అధ్యక్షత క్రింద జరిగింది పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు, కలెక్టర్ ప్రభృతులు చాల మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. మొదటి దినం వివిధ డిపార్టుమెంటులు అధికారులు ఇచ్చిన వని నివేదికపై ప్రవచనంగా వ్యవసాయోత్పత్తికి సంబంధించిన నివేదికపై చర్చలు చాలా ఉత్సాహపూరితంగా జరిగాయి. నిశితమైన విమర్శలు కూడ చేయబడ్డాయి.

రైతులకు విత్తనాల సరఫరాగూర్చి జమ్మలమడుగు పంచాయతీ సమితి అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులు సర్వసామాన్యంగా వారికి కావలసిన ఎత్తనాలను వారు ముందుగానే భద్రపరచుకుంటారని. వ్యవసాయశాఖ ఇచ్చే విత్తనాలు ముగ్గి చెడిపోయుండటం వల్ల అవి మొలక ఎతవనే అభిప్రాయముందనీ, అవి మార్కెటు రేటుకంటె తక్కువ వున్నపుడే వాటిని మరొకరుకు వుపయోగించుకొనే దానికి రైతులు కొంటున్నారనీ. ఈ పరిస్థితుల్లో సమితి ఎడ్వైసన్ అధికారులు కూడ విత్తనాల సరఫరా బాధ్యత తీసుకునేందుకు జంకుతున్నారనీ తెలియజేశారు విత్తనాలపుత్పత్తికి ప్రోత్సహించుతున్న రైతులకు 10% ప్రీమియంతాలదని కంట్రోలు రేటు కంటె అధనంగా 50% ఇవ్వాలని ముద్దనూరు సమితి అధ్యక్షుడు శ్రీ జయరామ కష్టారెడ్డిసూచించారు. దానిపైన కలెక్టరు విత్తనాల ధాన్యనిశగానికింది ధాన్యానానికిగాని కంట్రోలు రేటు ఒకటే కాబట్టి కంట్రోలురేటు కంటె ఎక్కువ ధర పెట్టి విత్తనపు ధాన్యాన్ని రైతునుండి కొనడానికి వీలులేదన్నారు.

జిల్లావ్యవసాయాధికారి తన రిపోర్టులో గత సంవత్సరం రెండు ట్రాక్టర్లకు లాంక్షన్ చేసినామని చెప్పినప్పుడు శాసనసభ్యుడు శ్రీ ఎర్రముని రెడ్డి, పుల్లారెడ్డిగార్లు ఆలాంక్షన్ చేసిన విధానాన్ని విమర్శిస్తూ 1959, 61 లోమనపెట్టుకొన్న వారి అర్జీలను చూడకుండానే కొత్తవారికి ఇవ్వడం అనువిరతనీ, పైగా విశాలమైన నల్లరేగడి ప్రాంతం వున్న ఈ జిల్లాలో ఎక్కువ సంఖ్యలో ట్రాక్టరు సప్లయజేయవలసిన అవసరంవుందని జిల్లాలోవున్న 5 బుల్‌డోజరులను అన్నిటిని కూడ అనంతపురం జిల్లాకు తరలించడం మరి అసుచితమనీ అన్నారు

మార్కెటింగ్ సొసైటీలకు ఋణం దొరకని స్థితి

మార్కెటింగ్‌సొసైటీలసమస్యచర్చినపుడు జాలూకాలో వీటిని నెలకొల్పడమేగాని తర్వాతకో అవసరేటపు సెంట్రలు బ్యాంకు అప్పు పెట్టకపోవడం వల్ల స్థాపించబడిన మరునటి దినంనుంచి ఈ సొసైటీలు లిక్విడేషన్ ప్రమాదంలో పడిపోతున్నాయని కొంతమంది సభ్యులు విమర్శించారు. దీనిపై సెంట్రలు బ్యాంకుకే పైనుండి డబ్బురాన దున అది సొసైటీలకు తగినంత అప్పు పెట్టలేక పోతున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి చెప్పారు.

జిల్లా మార్కెటింగు సొసైటీ ఎరువులు కోటాను కొన్నికిడిటీ సొసైటీలకు సేటాయించి నప్పుడు అని ఒక ఏరిమితికాలంలో తీసుకవెళ్ళకపోతే జిల్లా మార్కెటింగు సొసైటీ ఆ ఏరియాలో తానే ఒక డిపో పెట్టి ఎరువులను రైతులకు సరఫరా చేయవలసి వున్నదని ప్రభుత్వ సూచన లున్నవి. కొన్ని క్రెడిట్ సొసైటీలు అవిధంగా తీసుకవెళ్ళని ప్రాంతాల్లో మార్కెటింగు సొసైటీ తన డిపోలు పెట్టి అమ్మింపకపోవడంవల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు కొంతమంది సభ్యులు ఈ విధ్వంస్యాన్ని ఎత్తిచూపి ప్రభుత్వ సూచనలు స్పష్టంగా వున్నప్పటికీ జిల్లా మార్కెటింగు సొసైటీ ఎందుకు డిపోలు ఏర్పరచలేదని అడిగారు అందుకు డిప్యూటీ రిజిస్ట్రారు సరియైన సమాధానం చెప్పలేక ఇప్పటినుండి ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీ ఈశ్వరరెడ్డి నిశిత విమర్శలు

సాంఘిక సంక్షేమ అధికారి రిపోర్టుపై వార్లమెంటు సభ్యుడు శ్రీ వై ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రలాలకు కేటాయించినడబ్బుచాలా తక్కువని, పైగా ఆ ఇండస్ట్రలాలకు కావలసిన భూమిని స్వాధీనపరచుకోడంలో ఎందుకు ఇంత ఆలస్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కలెక్టరు ఇప్పుడున్న ప్రొసీజరు ప్రకారము ఎంతకొందర చేయాలనుకున్నా కనీసం ఐ సంవత్సరాలు కాలం తీసుకొంటుందన్నారు. తర్వాత ఆ ప్రొసీజరును సులభతరం చేయడానికి సభ్యుల నుండి వలువిధాల సూచనలు చేయబడ్డవి.

స్వల్పకారణాలతో ఆరోగ్య కేంద్రాలకు అటుకాయింపు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనవిషయంలో జిల్లా ఆరోగ్యశాఖవారి పెట్టుకున్న జనవరి 18 వ తేదీన తతులు నుపి రాదు.

ఆ కేంద్రాలను గూర్చి శ్రీ పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రొద్దుటూరు తాలూకాలోని రాజుపాలెం గ్రామంలోని కేంద్రానికి వుచితంగా ఇవ్వవలసిన 2 ఎకరాల స్థలము సక్రమగా 3 సెంట్లు తక్కువగా వున్నదనే స్వల్పకారణాన జిల్లా అధికారి దానిని సిఫారసు చేయకుండా అసవరంగా జాప్యం చేస్తున్నారనీ, తానుసమితి అధ్యక్షుడుగా ఆ కొరత కంటే ఇంకా ఎక్కువ ఇప్పించే బాధ్యత తీసుకుంటానని చెప్పినా అది ఈ నాటికి తేగడం లేదన్నారు. దానిపైన పరిషత్ ఛైర్మన్, ఆ విధమైన స్టేటుమెంటు సమితి అధ్యక్షుని దగర తీసుకొని ఆ పనిని త్వరలో పూర్తి చేయమని కోరగా అందుకు ఆ అధికారి అంగీకరించారు ఆ కేంద్రం యొక్క భవనాలు నిర్మాణంలో వుండగానే దాదుగులేని ఇల్లు గ్రామస్తులు చూసిస్తే డాక్టర్ వగైరా అస్పత్రి సిబ్బందిని ఏర్పరచవలసి వుంటుందని సభ్యులు సూచించారు. శ్రీ ఈశ్వరరెడ్డిగారు ఆ సందర్భంలో అడిగిన వివరణకు జిల్లాసైద్యాధికారి సమాధానమిస్తూ జిల్లాలో 15 ప్రైమరీ హెల్త్ సెంటర్లున్నాయని అందులో మూడింటికి మాత్రం డాక్టర్లులేరని. వారిని కూడ ఈ నెలలోనే నియమిస్తామని చెప్పారు.

మూలబడుతున్న నీటి సరఫరా స్కీములు

రక్షిత నీటి సరఫరా స్కీముల సమస్య వచ్చిన సందర్భంలో ఈశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ, ప్రొద్దుటూరు తాలూకా కొర్రపాడు గ్రామంలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు స్కీం క్రింద 6,7 సంవత్సరాల క్రిందటనే గ్రామస్థుల విరాళాలతోకూడ కలసి 14 వేల రూపాయల ఇబ్బుతో జిల్లాలో ప్రప్రథమ రక్షిత నీటి సరఫరా స్కీము అద్భుత నెలకొల్పబడియున్నదని, దాన్ని నిర్వహించుకునేందుకు ఆ పంచాయతీ దగ్గర డబ్బు లేక పై అధికారుల అడ్డుబెట్టి భరించడానికి ఒప్పుకోక అంత ఇచ్చు పెట్టబడి నిర్మించిన స్కీముమూలపడివుందని. ఆతోవన పోయేవారందరికీ ప్రజాకళ పైపల్యాలను ప్రదర్శించే ఒక స్థూపంగా అది కన్పడుతున్నదని ఇప్పటికైనా ఆ స్కీము ఆ గ్రామస్థులకు వుపయోగపడే విధ గా చూడాలని అన్నారు. శ్రీ పుల్లారెడ్డిగారు కూడ మాట్లాడిన తర్వాత అస్కీము ఇ జన్‌నుండి గ్రామంలోకి పైపులు వేసేమార్గం ఎరిలిస్తామని అధికారి చెప్పారు

పెద్దముడియం, అరకటవేముల ఏర్పాటులో కనీస రాకపోకలకు గూడ రోడ్డులేని దుస్థితిని గూర్చి శ్రీయుతులు వై. ఈశ్వరరెడ్డి, పుల్లారెడ్డిగార్లుశాసన సభ్యులు శ్రీయుతులుగడియారం శేషశాస్త్రి, నరసింహారెడ్డిగార్లు మాటాడుతూ ఆ ప్రాంతంలో పెద్ద జనాభాగల గ్రామాలున్నప్పటికీ రోడ్లులేక వర్షాకాలంలో పరస్పర సంబంధాలు లేకపోతున్నాయని. పట్టణాలలో కూడ సంబంధాలు లేక ఆధునిక నాగరికతకు దూరపై నివసించడం గ్రామ కక్షలకు దారితీస్తుంది.

(మిగతా 4 వ పేజీలో)

విజయవాడలో పార్టీ నిధికి రు 15000 లు

వసూలు చేయాలని పార్టీ సర్వసభ్య సభ నిర్ణయం

విజయవాడ జనవరి 27

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ బోన్నబోట్ల సత్యనారాయణగారి అధ్యక్షతను 24 వ తేదీ వుదయ గాంధీ నగరంలోని రైతు మిల్లర్సు అసోసియేషన్ హాలులో జరిగిన విజయవాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశంలో పార్టీ నిధికి రు 15000/- లు వసూలు చేయాలని, పార్టీ సభ్యత్వం చేర్పించాలని తీర్మానించారు

దేశ వ్యాపితంగా పోటీపార్టీ నాయకుల అరెస్టులను ఖండించుతూ దేశరక్షణ చట్టాన్ని రద్దుచేసి, అరెసయిన వారినందరిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభవారు మరొక తీర్మానాన్ని ఆమోదించారు

ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖర రెడ్డిగారు బొంబాయిలో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిర్ణయాలను వివరించారు

కేరళ ఎన్నికలగురించి, పార్టీలో క్రమశిక్షణ పెంపొందించుకోవలసిన అవసరం గురించి, పార్టీనిధి వసూళ్ళ జయప్రదం గురించి ప్రదేశ్ కమ్యూనిస్టునాయకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు ఉద్బోధించారు

పార్టీనిధి కోటాలను కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు జాబితావారిగా ప్రకటించారు. విరాళాలకు విజ్ఞప్తిచేశారు. జాబితావారిగా వచ్చిన రు 10 వేల వాగ్దానాలుగాక, అదనంగా సభలో రు 1500/- ల వరకు వసూలుచేయగలమని, కార్యకర్తలు ప్రత్యేకంగా ప్రకటించారు. వ్యక్తులుగా కొందరి విరాళాలు వచ్చాయి వ్యక్తులుగాకూడ కొన్ని వాగ్దానాలు వచ్చాయి ఏదైనా ప్రతి జాబితా వెంటనే దళాలుగా ఏర్పరచి, యింటింటికి తిరిగి విరాళాలు వసూలు చేయాలని, అవిధంగా చేసినట్లయితే రు 15000/- లు కోటా పూర్తిచేయగలమని అందుచేత సకిసభ్యులు శక్తివంచనలేకుండా కృషి చేయాలని విన్నవించారు. ఇంటింటికి తిరిగి కోటాను పూరిచేయాలని కోరారు.

దేవర వేమూరు పంపింగ్ స్కీముకు ప్రారంభోత్సవం

గూడూరు, జనవరి 27

నెల్లూరుజిల్లా రాపూరు తాలూకా కలిచేరు సమీపం దేవర వేమూరు గ్రామమువద్ద కళ్ళేరు నదినుండి దేవర వేమూరు, కట్టువరిపల్లి గ్రామాల చెరువుకు నీరు సప్లయచేయుటకు దేవర వేమూరు స్కీమును ప్రభుత్వంవారు మంజూరు చేశారు ఈ సందర్భములో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు జనవరి 21 వ ఈ స్కీముకు ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవానికి గూడూరు ప్రముఖులు శ్రీ ఎస్ వి కృష్ణారెడ్డి ఎం ఎల్ సి శ్రీ పొన్నబోయిన వీరయ్యారెడ్డి ఎం ఎల్ సి శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు ఎం ఎల్ ఏ. గార్లు హాజరైనారు

ఈ పంపింగు స్కీముకు రు. 96300 లు ఎస్టిమేటు వేయబడింది 2 గ్రామాలకు సంబంధించిన చెరువు క్రింద పాత ఆయకట్టు 95 ఎకరాలేగాక అదనంగా 197 ఎకరాలు సాగు బడిలోకివస్తుంది కట్టువరిపల్లి, దేవర వేమూరు 2 గ్రామాలు కలసి 200 కుటుంబాలు 1000 జనాభా మాత్రమే. 100 కి 95 మంది మైకుగని కార్మికులు వున్నారు. ఈ స్కీము వలన 100 కి 80 మంది సాగుదార్లుగా మారుతారు ఈ స్కీమును ఆ రెండుగ్రామాలకు తెచ్చుటకు శాసనమండలి సభ్యులైన శ్రీ సిద్దారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తీవ్రంగా కృషి చేశారు. (వి. వి)

చంద్రగిరి తాలూకా కమ్యూనిస్టు కమిటీ నిర్ణయాలు

తిరుపతి, జనవరి 24

చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం జనవరి 19 న తిరుపతిలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసునందు శ్రీ ఎం వాసుదేవరెడ్డి (చిగురువాడ) గారి అధ్యక్షతన జరిగింది

చంద్రగిరి తాలూకాలో జీపాలెం, పిల్లపాలెం, గజుల మండ్యం, పానకం చిగురువాడ అవిలాల చంద్రగిరి, తిరుమల ఈ ఈ సెంటర్లను పార్టీ శాఖలుగా యేర్పాటు జేయవలెనని ఈ కమిటీ నిర్ణయించింది

తాలూకా మొత్తమైన పార్టీ సభ్యత్వము 35 నుండి 60 వరకు పెంచాలని తిరుమలలో విశాలాంధ్ర దినపత్రిక యేజంటును పెట్టి కనీసము 60 విశాలాంధ్ర దినపత్రికలు వచ్చునట్లు చూడాలని ఈ కార్యక్రమము జనవరి లోపల పూర్తి జేయవలెనని కమిటీ నిర్ణయించింది.

తిరుపతి యూనివర్శిటికి సంబంధించిన కాలేజీలలో స్టూడెంట్సు ఫెడరేషన్‌ను నిర్మించాలని తీర్మానించారు

చక్కెర వర్తకునిఅరెస్టు

తువనగిరి, జనవరి 26

తువనగిరి తాలూకాలోని అంకుషాపురం గ్రామవాసియైన యం గండయ్య ఈనెల 24 వ తేదీన యాదగిరిగుట్ట గ్రామమునకు అక్రమంగా రెండు బస్తాల చక్కెరను తీసుకొని వెళ్లుచుండగా తువనగిరి పోలీసులు అతనిని రక్షణ నిమిత్తలక్రింద అర్రెస్టుచేశారు చక్కెర బస్తాలను స్వాధీనంకూడ చేసుకున్నారు తువనగిరి డి యస్ పి శ్రీ యమ్, వెంకటరత్నం నాయుడు కేసు దర్యాప్తు జరిపారు (వి వి)

సింగరాయపాలెం నుండి పోటీపార్టీకి 22 మంది రాజీనామా

ఖమ్మం, జనవరి 27

ఖమ్మంజిల్లా ఖమ్మం తాలూకా సింగరాయపాలెం గ్రామంలోని 26 గురు పోటీపార్టీ సభ్యత్వం తీసుకున్నారు. గత 6 నెలలుగా పోటీపార్టీ అవలంబించే వైఖరిమీద విసుగు చెంది ఆ 26 గురు సభ్యులలో 23 మంది తమ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి కమ్యూనిస్టుపార్టీలో చేరుటకు నిశ్చయించుకున్నారు

ఈ గ్రామం కమ్యూనిస్టుపార్టీకి ఖమ్మం తాలూకాలో తెల్ల బలమైన గ్రామాలలో ఒకటి. 1964 గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మొత్తం పంచాయితీసీట్లు కమ్యూనిస్టులే ఎన్నికయ్యారు. ఆ గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ ఏలూరు సత్యంగారుపోటీపార్టీకి రాజీనామాచేసినేటి 17న జరిగిన జిల్లాకమిటీ సమావేశంలో పాల్గొన్నారు వారిని జిల్లా సమితికి సభ్యునిగా తీసుకొన్నారు.

రాజీనామా యిచ్చిన వారిపేర్లు శ్రీయుతులు వదిమెల రాములు, నాగులసీతారాములు మరిదు వెంకయ్య మిద్దె స్వుబారావు పర్వా రాములు మరీదు శేషయ్య, మన్నా గోపయ్య మధులపల్లి బిచ్చాలు సురభి వీరభద్రం,గుండ్ల పెదలాలయ్య కంకణాల పుల్లయ్య, తేలపట్ల రామయ్య మడుపల్లి పుల్లయ్య, మిద్దె దన్నయ్య, సుగల వెంకటేశ్వరు షేఖు హిమాం వాహెదు, లూదాతు నీత్యా లూదాతు లచ్చిరాం మేడి పెద అప్పయ్య, కంకణాల ముత్తయ్య వీరుగాక తల్లిపురం గ్రామశాఖలోని ముగురు రాజీనామా యిచ్చారు

శ్రీయుతులు దుగ్గినేని తిర్పతయ్య, తెల్ల బోయిన నారాయణ, దొడ్డపిని కోటయ్య, బాలకోటిరెడ్డి, ఏ చౌడారెడ్డి (ఇ) యువజన సబ్ కమిటీ- శ్రీయుతులు యం శరదారెడ్డి (కన్వీనరు) సి. బారాయిమాం ఏ రామయ్య యస్. హనీఫ్, జి. వెంకటేశ్వరరెడ్డి. డి రమణయ్య.

శ్రీ దరిశి చెందయ్యగారికి తమ జోహారులర్పిచారు. వారు పార్టీ నిర్మాణంలోను, స్వాతంత్ర్య పోరాటములోను ప్రజా వుద్యమాలు నడుపుటలోను తీర్చనివేశేసి. అనేక సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించారనీ వారు అతిర్మాణంలో తెలిపారు వారి మృతికి తమ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

శ్రీ కొచ్చగడ వెంకట్రామయ్య మృతికిగాడ సంతాపాన్ని ప్రకటిసూ కుటు బానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించారు,

దేశం మొత్తంమీద 800 మంది పోటీపార్టీ వారిని ఏ విచారణ లేకుండా నిర్బంధించడము ప్రజాస్వామ్యాన్ని మంటకలపడమే అవుతుందనీ, కాన అరెసయిన వారిని అందరిని విడుదల చేయాలని సమావేశం తీర్మానించింది. వారు తప్పుజేసివున్నట్లయితే కోర్టులో విచారించవచ్చును కాన తక్షణం విడుదల చేయాలని సమితి ప్రభుత్వాన్ని కోరింది.

ఉత్తర నెల్లూరుజిల్లాలో రు. 10 వేల పార్టీనిధి వసూలు నిర్ణయం

10 వేల రైతుస-ఘసభ్యత్వం; 7 వేల వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వానికికూడ సమితి తీర్మానం

కనిగిరి, జనవరి 26

పార్టీనిధి వసూలు, పార్టీ సభ్యత్వము చేర్పించుట, ప్రజాసంఘాల సభ్యత్వము చేర్పించుట అనే త్రిముఖోద్యమాన్ని దీర్ఘంగా చర్చించిన మీదట ఉత్తర నెల్లూరు జిల్లా మొత్తంగా పదివేల రూపాయల పార్టీ నిధి వసూలు చేయాలనీ, 10 వేల రైతు సంఘ సభ్యత్వము 7 వేల వ్యవసాయ కార్మిక సభ్యత్వము, 2 వేల యువజన సంఘ సభ్యత్వము, ఒక వెయ్యి మహిళా సంఘ సభ్యత్వము చేర్పించాలనీ ఉత్తర నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

ఉత్తర నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం కనిగిరి లో యూనెల 21, 22 తేదీలలో శ్రీ సూరా వీరాస్వామి అధ్యక్షతను జరిగినది. 41 మంది సమితి సభ్యులకు 32 మంది హాజరయ్యారు

సమావేశంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు బొంబాయి మహాసభ నిర్ణయాలను, పార్లమెంటుసభ్యులు శ్రీ జి యేలమందా రెడ్డిగారు త్రిముఖోద్యమమును వివరించారు

జిల్లా ప్రజోద్యమాలను సక్రమంగా నడిపించుటకు యీ క్రింది సబ్ కమిటీలను ఏర్పరచారు (అ) వ్యవసాయ కార్మిక సబ్ కమిటీ- శ్రీయుతులు కె గురుస్వామిరెడ్డి (కన్వీనరు), సి బిరెక్, కె భీమయ్య, కె రాములు పి. వెంకయ్య (ఆ) రైతు సబ్ కమిటి- శ్రీయుతులు యస్. కాశిరెడ్డి (కన్వీనరు) యస్ వీరాస్వామిరెడ్డి టి గోవిందయ్య జి బాలకోటిరెడ్డి. పి చౌడారెడ్డి (ఇ) యువజన సబ్ కమిటి- శ్రీయుతులు యం శరదారెడ్డి (కన్వీనరు) సి. బారాయిమాం పి రామయ్య యస్. హనీఫ్, జి. వెంకటేశ్వరరెడ్డి. డి రమణయ్య.

శ్రీ దరిశి చెందయ్యగారికి తమ జోహారులర్పిచారు. వారు పార్టీ నిర్మాణంలోను, స్వాతంత్ర్య పోరాటములోను ప్రజా వుద్యమాలు నడుపుటలోను తీర్చనివేశేసి. అనేక సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించారనీ వారు అతిర్మాణంలో తెలిపారు వారి మృతికి తమ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

శ్రీ కొచ్చగడ వెంకట్రామయ్య మృతికిగాడ సంతాపాన్ని ప్రకటిసూ కుటు బానికి సానుభూతి ప్రకటిస్తూ తీర్మానించారు,

దేశం మొత్తంమీద 800 మంది పోటీపార్టీ వారిని ఏ విచారణ లేకుండా నిర్బంధించడము ప్రజాస్వామ్యాన్ని మంటకలపడమే అవుతుందనీ, కాన అరెసయిన వారిని అందరిని విడుదల చేయాలని సమావేశం తీర్మానించింది. వారు తప్పుజేసివున్నట్లయితే కోర్టులో విచారించవచ్చును కాన తక్షణం విడుదల చేయాలని సమితి ప్రభుత్వాన్ని కోరింది.

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి ఉపసంఘాలు

నల్లగొండ జనవరి 26

నల్లగొండజిల్లాలో ప్రజాసంఘాలు బలంగా నిర్మించుటకుగాను నిర్వహించవలసిన కర్తవ్యముల గురించి ఈనెల 17, 18 తేదీలలో నల్లగొండలో జరిగిన జిల్లా కమ్యూనిస్టుసమితి దీర్ఘంగా చర్చించింది సమావేశములో వివిధ ప్రజాసంఘాలకు అర్గనైజింగ్ కమిటీలు నిర్వచినవి (అర్గనైజింగ్ కమిటీల కన్వీనర్లను మాత్రం పేర్కొంటూ రోగడ ప్రకటించాము ఇప్పుడు ఆయా ఉపసంఘ సభ్యుల పూర్తి వివరాలను ప్రచురిస్తున్నాం—సం.)

రైతు రంగం: శ్రీయుతులు కట్కూరి రాందుద్రారెడ్డి ఎం. ఎల్ ఏ (కన్వీనరు), నల్లా పర్వతరెడ్డి ఎం. ఎల్ ఏ., పి. రాంకోటేశ్వరరావు, మల్లప్ప, మద్దిరాల రాందెడ్డి, నిచ్చిరెడ్డి, వన్నాల రాందెడ్డి (అడ్వకేటు) కె. వీరారెడ్డి

వ్యవసాయ కూలీరంగం: శ్రీ యుతులు ఆరుటరాందుద్రారెడ్డి ఎం ఎల్.ఏ (కన్వీనరు), జి.నారాయణరావు (నల్లగొండ) షేకుఇమాము ఎ పెద్దయ్య ఎం.ఎల్ ఏ., కగుళ్ళ మల్లయ్య సత్యనారాయణరెడ్డి సూర్యాపేట, వల్లభదాసు వెంకటు

యువజనరంగం శ్రీయుతులు సత్యనారాయణరెడ్డి, నల్లగొండ (కన్వీనరు), పి రాంకోటేశ్వరరావు, రమణారెడ్డి వళ్ళ నారాయణరెడ్డి జగన్మోహన్‌రావు, ఈశ్వరయ్య ఇంద్రసేనారెడ్డి కృష్ణారెడ్డి

ప్రేస్ యూనియన్: శ్రీయుతులు ధర్మభిక్షం ఎం ఎల్ ఏ (కన్వీనరు) మోటూరు పరంధామయ్య, అబ్దుల్ ఖాదరు, వెంకట్రామయ్య

గిరిజన పారిశ్రామిక సంఘం: శ్రీయుతులు ధర్మభిక్షం ఎం. ఎల్. ఏ (కన్వీనరు) పూళయ్యగౌడు, బూర గోపాళం, ఈశ్వరయ్య, రంగనాయకులు

ఈ నెల 19 వ తేదీన మిర్యాలగూడెం తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం జరిగినప్పుడు తాలూకాలో వేరుగల ప్రజాసంఘాల పరిస్థితిని సమీక్షించి వాటిని తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఇంకను గాను ఎవిధ అర్గనైజింగ్ కమిటీలు ఈ క్రింది వారితో ఏర్పడినవి.

రైతురంగం శ్రీయుతులు మద్దిరాల రాంరెడ్డి (కన్వీనర్), యం. బలరామిరెడ్డి జి బుచ్చిరెడ్డి, ఛల్లా సర్వరెడ్డి ఎన్ ప్రతాపరెడ్డి యం. డి. అబుల్ గనీ.

వ్యవసాయ కూలీ సంఘం: శ్రీయుతులు పి వెంకటు. తాకబ్ వెంకట్రామయ్య లింగయ్య, ఎల్. మద్దయ్య.

ప్రేస్‌యూనియన్: శ్రీయుతులు వెంకట్రామయ్య (కన్వీనరు), ఎం డి జానుల్లా, మరొకరు.

యువజన రంగం: శ్రీయుతులు జి రామిరెడ్డి (కన్వీనరు) ఎ. పుల్లయ్య, రమెందర్.

స్థానిక సంసదు: శ్రీయుతులు పి వెంకటరెడ్డి లాయరు (కన్వీనరు), యూతా పాపిరెడ్డి, జి. సత్యనారాయణ

విద్యార్థి, విశాలాంధ్ర, పార్టీ అర్గనైజరు - శ్రీ జి. సత్యనారాయణ

బహిరంగ సభలు

తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభలు క్రింది విధంగా జరుగుతాయి

29-1-56 తాళ్ళ పీరవ్వ గూడెము ఉపన్యాసకులు: శ్రీ ధర్మభిక్షం ఎం ఎల్. ఎ. శ్రీ మోటూరు పరంధామయ్య, శ్రీమతి కమలాదేవి, శ్రీ పి. రాంకోటేశ్వరరావు బి ఏ. శ్రీ యాతం పాపిరెడ్డి, శ్రీ జి సత్యనారాయణ

30-1 65 ఆగా మోకుకూపు గ్రామంలో ఉపన్యాసకులు: శ్రీ ధర్మభిక్షం ఎం ఎల్ ఏ, శ్రీ మోటూరు పరంధామయ్య శ్రీమతి కమలాదేవి ఎం ఎల్ ఏ., శ్రీ లక్ష్మీనర్సింహారెడ్డి

31-1-65 పాములపాడు ఉపన్యాసకులు- శ్రీ అడుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ ధర్మభిక్షం ఎం ఎల్ ఏ., వల్లా పర్వతరెడ్డి ఎం ఎల్ ఏ, శ్రీ మోటూరు పరంధామయ్య శ్రీ పి. రాంకోటేశ్వరరావు.

బియ్యంధిగుబడితగ్గి, హెచ్చుధర పడేట్లుగా రైస్‌మిల్లర్ల లాఘవం

అరకొర జ్ఞానంగల ప్రభుత్వోద్యోగుల మౌనం; అనుభవజ్ఞుల విమర్శ

విజయవాడ, జనవరి 27

బియ్యం దిగుబడిని తనిఖీ చేసేందుకు మొన్న బందరులో జరిగిన ఒక ప్రయోగ పరీక్షలో వడ్లనుండి బియ్యం దిగుబడిని సూచారుగా 12 శాతం తగ్గేబట్లుగా రైస్ మిల్లర్లచే చూపబడింది నూక, తవుడు శాతం హెచ్చుగా వుండేట్లు వారిచేతగిన చాకచక్యం ప్రదర్శించబడిందని విషయజ్ఞులు భావిస్తున్నారు

కృష్ణాజిల్లా సప్లయి ఆఫీసరు సి టి. సి డి ఎ సి ఆర్. ఏ సి: తదితర ప్రభుత్వోద్యోగుల సమక్షంలో బందరు శ్రీ విజయలక్ష్మి రైస్ మిల్ కాంట్రాక్టర్సు కంపెనీవారి మిలలో బియ్యం దిగుబడి తనిఖీచేసే ప్రయోగం మొన్న జరుగబడింది ఈ ప్రయోగంలో బియ్యం 56 29% నూకలు 12 61% తవుడు 5 80% వచ్చినట్లుగా తెల్పబడింది బియ్యం నూకలు దిగుబడి శాతం తేల్చుటకు ఇక్కడ అనుసరించిన పద్ధతి అశాస్త్రీయము ఎందువల్లనంటే ధాన్యం బియ్యంగా మార్చుటకు పై ప్రయోగంలో యివ్వబడిన వడ్లు 12 గంటలు మాత్రమే. ధాన్యం బియ్యంగా మార్చుటకు వాలిస్ రావాలంటే, నూకలు తక్కువగా రావాలంటే పాలీషుకు పాలీషుకు మధ్య కనీసం 4 రోజుల వ్యవధి ఉండాలి మొదటి పట్టుబియ్యం ఆడిన తరువాత కనీసం 4 రోజుల వ్యవధి ఉండేసేగాని బియ్యపుగింజ గట్టిపడి విరుగుట తగుతుంది. అంటే నూకలు విరుగుట తగుతుంది. బియ్యం దిగుబడి పెరుగుతుంది. అలాకాకుండా వ్యవధిలేకుండా ధాన్యం బద్దలో పోసిన తర్వాత వెంటనే మొదటి పట్టు రెండవ పట్టు అడితే బియ్యం వేడెక్కి విరుగుదల ఎక్కువ అవుతుంది. మిల్లర్లు అందరికీ యీ విషయం తెల్సి కాబట్టే ధాన్యం మొదటిపట్టుకు రెండవ పట్టుకు కనీసం 4 రోజుల వ్యవధి ఇచ్చి ఆడుతుంటారు, అంతేగాక, హల్లుకత్తి విగించే విషయంలో మిల్లర్లు నూకల దిగుబడి ఎక్కువగా చూపెట్టటానికి కావలసిన ఎద్దతిలో ఏర్పాటు చేసుకోవచ్చు కొన్నిబందరులో అనుసరించిన పైప్రయోగపూర్తిగా అశాస్త్రీయం మిల్లర్లునూకలు దిగుబడి ఎక్కువ చూపెటటానికి అనువరించిన పద్ధతి దీనివిబట్టి ప్రభుత్వ వుద్యోగస్తులకు సాంకేతిక నైపుణ్యంగాని, మిల్లింగు విషయాలు కాని ఏమాత్రము తెలియవని తేలిపోయింది.

అయితే యిక్కడ మరొక ఎక్షము కూడ గమనికలోనికి తీసుకోవలసియు ఉంది. అధేమంటే ప్రభుత్వంసేకరించే బియ్యానికి ఎక్కువ పాలిష్ కావాలని ఎందుకు కోరుతున్నారో బోధపడకపోలేదు ఎక్కువ పాలిష్ చేయడువల్ల బియ్యం అడుగునల ఎక్కువ అవదడం వల్ల

ఐ.రా.స. అంతరించి పోతుందట!

సమితి 'బకాయిల' విషయమై అమెరికా ప్రతినిధి ఆర్భాటం

న్యూయార్క్, జనవరి 27

ఐరాస గనుక తన అర్థిక వనరులన్ని పరిష్కరించుకోకపోతే 'ఆ సంస్థ వాస్తవ రూపాల్లేకుండా అదృశ్యమైపోతుంది' అంటూ ఐ.రా.స.లో అమెరికా ప్రధాన ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ నిన్న సమితి సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

ప్రపంచంలో శాంతిస్థాపనకు తర్యలు తీసుకొనేటందుకు ఐ.రా.స. హక్కునే కొందరు తగ్గిస్తారు నవల్ చేస్తున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రపంచ వ్యవహారాలపై సర్వసభ్య సమావేశంలో జరుగుతున్న సోరణ చర్చలో ప్రసంగించవలసిన చివరి వక్త ఆయనే. ఆ తదుపరి ఓటింగ్ జరగాల్సి వుంటుంది.

ఈ ఓటింగ్‌లో సమితికి బాకీపడిన మొత్తాలను చెల్లించనిరాకరిస్తున్న సోవియట్ యూనియన్, ఫ్రాన్స్‌లాంటి కొన్ని దేశాలకు ఓటు హక్కు వుండరాదని అమెరికా వాదిస్తున్నది.

'ఐరాస గనుక విచ్ఛిన్నమైతే, తమ భద్రత కోసం, విశ్వశాంతి కోసం, చిన్న రాజ్యాలు ఐ.రా.స.పై పెట్టుకున్న ఆశలన్నీ వమ్ము అయిపోవడం తప్పదు' అని స్టీవెన్సన్ బెదరించారు.

పూర్వపు నానాజాతిసమితికి పట్టిన దుర్గతి' ఈసంస్థకుకూడా పట్టకుండా చూడాలి అయన అన్నారు.

అమెరికా - రష్యాల మధ్య సమితి బకాయిల గురించి యేర్పడిన వివాదం పరిష్కారం కోసం నిన్న ఐ.రా.స ప్రధాన కార్యదర్శి యుథాంట్ బర్మా, యుగోస్లావియా, కెనడా ప్రతినిధులతోనూ ఆఫ్రో - ఆసియా గ్రూపు అధ్యక్షులతోనూ సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు.

ఆహార సమస్యపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ చర్చ

న్యూఢిల్లీ జనవరి 27

ధాన్యం విషయంలో గత నెల ఐదులో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయాలే ఇంకా కొనసాగుతున్నాయనీ, గోధుమ పంట వచ్చేలోగా, గోధుమల ధరల విషయంలో కూడా నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ప్రతినిధి ఒకరన్నారు ఆహార పరిస్థితిని గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఈ రోజు 3 గంటల పాటు చర్చించింది.

శ్రీ కాత్జు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయారుడు నందా, టి. టి. కృష్ణమాచారి, సుబ్రహ్మణ్యంగార్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చర్చల వివరాలను గురించి ఆ ప్రతినిధి ఏమీ చెప్పలేదు. వంటలు బాగున్నా, మార్కెట్టులో సప్లయిమాత్రం ఉండవలసినమాదిరిగా వుండటం లేదని అయన అన్నారు

ఆహారరంగనియంత్రణ విషయంలో రాష్ట్రప్రభుత్వాల యంత్రాంగాన్ని సరిపుష్టం చేయాలని పక్షులు అభిప్రాయపడ్డారని అయన అన్నారు.

రాష్ట్రాలలో ధాన్యం సేకరణ సంతృప్తికరంగా వుందనీ, ఈ సంవత్సరాంతానికి ప్రభుత్వం చేతిలో 10 లక్షల టన్నుల ఆహార నిల్వలుంటాయని సుబ్రహ్మణ్యం అన్నట్లు తెలుస్తున్నది

దిగుమతి చేసుకొంటున్న గోధుమల ధరలను పెంచడాన్ని కొందరు పక్షులు విమర్శించారు.

ఒక ప్రక్కన ధాన్యం పంట బాగున్నదంటూ, గోధుమపంటకూడా బాగావుందేనూదన పుడదని మంత్రులు చెబుతూన్నపుడు అసలు ఆహార సమస్యను గురించి కంగా రెండుకు పడవలసి వస్తున్నదని కొందరు అడిగారు. రాష్ట్రాల సంపత్తి యంత్రాంగంలోవున్న లోపాలను సవరించుకోవాలని వారు కోరారు.

కొరత పరిస్థితులు వున్నన్నిరోజులూ ప్రభుత్వానికి ఆహారధాన్యాల సేకరణ, పంపిణీ విషయంలో పూర్తి కంట్రోలు వుండాలని గతంలో ఒకసారి టి. టి. కె అన్నమాటను జ్ఞాపకంచేసి, అవని ఇప్పుడు ఎందుకు చేయరాదని శ్రీ కె. డి. మాలీయా అడిగారు.

అలా తానన్నమాట వాస్తవమే అయినా, అది తన వ్యక్తిగతాభిప్రాయమని టి. టి. కె జవాబు చెప్పారు. ప్రభుత్వ మూలవిధానంతో తాను ఏకీభవిస్తున్నానని అన్నారు

ప్రభుత్వ ఆహారవిధానంలో త్వరలో ఏమార్పు వుండాలని నందా అన్నారు.

యస్.యస్.పి. మహాసభ సన్నాహాలు

కార్యక్రమం వివరాలపై కార్యవర్గం చర్చలు

వారణాసి, జనవరి 26

ఈ నెలాఖరులో జరగనున్న యస్.యస్.పి. మహాసభ కార్యక్రమం వివరాలను గురించి కార్యవర్గం నేడు కడ్డిసేపు చర్చలు జరిపింది.

జనవరి 29 నుండి 31 వరకు మహాసభ జరుగుతుంది. అవసరమయితే ఇంకోరోజు కూడా చర్చలు జరుగుతాయని పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యస్. జోషి అన్నారు

ఈ మహాసభలో పార్టీ పాలసీ, కార్యక్రమం రూపొందవలసుయుందని చెప్పారు.

దగ్గర రాష్ట్రాలనుండి కొందరు ప్రతినిధులు అప్పుడే వచ్చారు. మహాసభకు పి యస్ పి తరపున 1182 మందీ, సోషలిస్టుపార్టీతరపున 551 మందీ ప్రతినిధులు వస్తున్నారు.

బొంబాయిలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

బొంబాయి, జనవరి 27

బొంబాయి ఇంజనీరింగ్ మజ్దూర్ సభ అధ్యక్షుడు ఆర్. జి. మెహతాపై నిన్న కొందరు దుండగులు చేసిన దాడికి నిరసనగా నేడు వేలాది ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేశారు సాయంత్రం బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపారు.

ఈ సమ్మెవల్ల నగరంలోని 2 వేల పరిశ్రమలలో పని నిలిపోయి పని బ్రేడ్ యూనియన్ ప్రతినిధి ఒకరన్నారు.

నిన్న మెహతాపై దాడిజరిపిన దుండగులు ఆయనను వెన్నుపై కత్తితో పొడిచారు గాయపడిన మెహతాను వెంటనే హాస్పిటల్‌లో చేర్చారు.

సామూహిక నిరాహార దీక్షకు బీహారు ఉపాధ్యాయుల నిర్ణయం

పాట్నా, జనవరి 27

తమ కోర్కెల సాధనకు ఫిబ్రవరి 10 వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో సామూహిక నిరాహారదీక్ష జరపవలసిందని బీహార్ సెకండరీ ఉపాధ్యాయుల కార్యాచరణ కమిటీ నేడు పిలుపు యిచ్చింది.

ఉపాధ్యాయుల ఐక్యత ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తెలియాలని ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ వసాన్ని గ అన్నారు.

నిరాహార దీక్ష తర్వాతకూడా తమ కోర్కెలను అమోదించకపోతే మార్చి 22 వ తేదీన శాసనసభ ముందు ప్రదర్శన జరుపుతామని అయన అన్నారు

వేతనాలు పెంచాలనీ, కరువు భత్యం పెంచాలనే కోర్కెలతోపాటు శాసనమండలిలో ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం వుండాలని కూడా ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ద. కొరియా నుండి ద. వియత్నాంకు 2 వేల సైనికులు

సియోల్ జనవరి 26

దక్షిణ వియత్నాం సైగాన్‌సేనలపై యుద్ధంలో పాలొనేందుకు 2 వేల మంది సైనికులను పంపించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా దక్షిణ కొరియా జాతీయ శాసన సభనుండి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు ఈ నిర్ణయాన్ని తరువాత శాసనసభ ఆమోదించింది.

ఆకస్మికమైన అంతర్యుద్ధంలో చిక్కుకోవటం నిరర్థకమని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ద. వియత్నామ్ తాత్కాలిక ప్రధాని

సైగాన్, జనవరి 28

దక్షిణ వియత్నామ్‌లో నిన్న అధికారం చేజిక్కించుకున్న సైనిక వర్గాలవారు, ఈ వేళయన్‌గుయెన్‌ఖాన్‌ను తాత్కాలిక ప్రధానిగా నియమించారు. ఈయన అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో అర్థికశాస్త్ర పట్టభద్రుడు పదవీ భ్రష్టుడయిన ట్రాన్‌వాన్ హోపుంగు స్థానంలో ఈయన ప్రధాని బాధ్యతలను స్వీకరించారు.

ద. వియత్నాంలో బౌద్ధుల ఆందోళన విరమణ

సైగాన్, జనవరి 27

దక్షిణ వియత్నామ్ పౌర ప్రభుత్వం కూలిపోవడంతో బౌద్ధులు తాము సాగిస్తున్న అమెరికా వ్యతిరేక ప్రదర్శనలను విరమించారు

ఎనిమిది రోజులు క్రితం అమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన అయిదుగురు ప్రముఖ బౌద్ధ సన్యాసులు తమ దీక్షను నేడు విరమించారు.

వేలకొలది బౌద్ధులు పట్టణాన్ని సంతోషాశయంతో నేడు సైగాన్ వీధులలో ప్రదర్శనలు చేశారు.

జనరల్ ఖాన్ ప్రకటన

నిన్నటి సైనిక తిరుగుబాటులో ప్రముఖ పాత్ర వహించిన జనరల్ ఎన్‌గుయెన్‌ఖాన్ నేడొక ప్రకటన జారీచేస్తూ, తాను కొత్త ప్రభుత్వంలో చేరబోనని, దేశంలో సంస్కరణలు ప్రవేశపెట్టే కర్తవ్యాన్ని నిర్వర్తింపగలనని తెలిపారు

దక్షిణ వియత్నామ్‌లో మార్చి 21 వ తేదీన ఎన్నికలు జరిపి, జాతీయ సభను ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో సైనికాధికారులు వున్నారని ఆయన తన ప్రకటనలో వివరించారు.

ద. వియత్నాంలో చతుర్థ ప్రణాళికలో చేనేత రంగం పాత్ర

300 కోట్ల గజాల గుడ్డ ఉత్పత్తికి కేటాయించాలని ఉపసంఘం సిఫారసు

న్యూఢిల్లీ జనవరి 27

నాలుగవ ప్రణాళికా కాలంలో మూడువందల కోట్ల గజాల గుడ్డను చేనేతరంగంలో ఉత్పత్తి చేయటానికి కేటాయించాలని అఖిల భారత స్థాయిలో చట్టబద్ధమయిన చేనేతబోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వంచే నియమించబడిన ఉపసంఘం సిఫారసు చేసింది.

-చేనేత గుడ్డపై పన్నుతగ్గించి పోటీ పద్ధతిని కొనసాగించాలని కూడా ఉపసంఘం సిఫార్సు చేసింది

చేనేతపరిశ్రమకు సంబంధించి మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించి, నాలుగవ పంచవర్ష ప్రణాళికకు ప్రతిపాదనలు చేయటానికిగాను కేంద్ర ప్రభుత్వంచే 1963 సెప్టెంబరు నెలలో 16 గురు సభ్యులతో కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శిగల శ్రీ ఏ. ఏ. వెంకటేశ్వరన్ అధ్యక్షతన ఒక ఉపసంఘం నియమించబడింది.

ఈ ఉపసంఘం నాలుగవ పంచవర్ష ప్రణాళికాకాలంలో చేనేత పరిశ్రమకు సంబంధించి అనుసరించవలసిన విధానం గురించి కొన్ని ప్రతిపాదనలు, సిఫార్సులుచేస్తూ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది అనివేదిక ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది.

జౌళి పరిశ్రమలో ఉత్పత్తి సంబంధించి ప్రస్తుతం అనుసరిస్తున్న రిజర్వేషన్ పద్ధతిని చేనేత పరిశ్రమ రక్షణకుగాను నిలుపుదల చేయకుండా కొనసాగించాలని ఉపసంఘం నివేదికలో పేర్కొన్నది.

రంగు చీరలను, 60 నంబరు అంతకు దిగువ నంబర్ల ధోవతులను చేనేత రంగానికే పూర్తిగా కేటాయించాలని కూడా సిఫార్సు చేసింది

చేనేత రంగంలో ఉత్పత్తి చేయటానికి కేటాయించిన రకాల జాబితాను, ఎవరెవరూ కూడా ఉత్పత్తి చేయటానికి గతంలో ఇచ్చిన సౌకర్యాలను ఉపసంహరించాలని సూచించింది.

సహకార నూలుమిల్లులలో నూలుఉత్పత్తి పెంచటానికి, 12 వేల కదుళ్ళనుండి 25 వేల కదుళ్ళవరకు వాటిని విస్తరించ చేయాలని, చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతానికి సహకార రంగంలో లక్షకదుళ్ళనుని చేస్తూ వుండాలని తెలిపింది.

సహకార రంగానికి వెచ్చవలవున్న చేనేత కార్మికుల విషయం నివేదికలో ఉపసంఘం ప్రస్తావించి, వీరికి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకం నమూనాలో ప్రత్యేకమైన చేనేత ఆర్థిక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది

భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధికి రుమేనియా సాయం

ఉభయదేశాల మంత్రుల మధ్య న్యూఢిల్లీలో సంభాషణలు

న్యూఢిల్లీ, జనవరి 27

రుమేనియా పెట్రోలు, రసాయనాలమంత్రి మిహైల్ ప్లారెన్కూ భారత పరిశ్రమల అభివృద్ధికి సహకరించుకోవాలనీ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్‌సు కలుసుకొని భారతదేశంలో పరిశ్రమలస్థాపనకు రుమేనియా యిచ్చే సహాయాన్ని విస్తరించడానికి గల అవకాశాలను నేడు తెలియజేశారు.

భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి సహకరించడానికి తమ దేశం ఎంతో హర్షించుతుందని రుమేనియా మంత్రి తెలియజేశారు. భారతదేశంనుండి మరింత ఎక్కువగా ముడిసరుకులు, పారిశ్రామిక సరుకులు కూడా కొంటామని తెలియజేశారు.

శ్రీ టి ఎన్. సింగ్ మాట్లాడుతూ భారత-రుమేనియా దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలపడటానికి రుమేనియా మంత్రి రాక ఎక్కువగా తోడ్పడుతుందని అన్నారు.

భారత దేశంలో రసాయన యంత్రాగారాలను నెలకొల్పే విషయంపై కూడా రుమేనియా ప్రతినిధివర్గం చర్చలు జరిపింది రుమేనియా ప్రతినిధి వర్గానికి భారత దేశ పారిశ్రామిక నిపుణులకు మరికొంత చర్చలు జరిగిన తరువాత ఈ రసాయనిక యంత్రాగారాలను గురించిన పథకం నివేదికను సమర్పిస్తారు.

దుక్కబ్రహ్మను ఫ్యాక్టరీ నిర్మాణంగురించిన ఉక్కుపోత యంత్రాగారం నిర్మాణంగురించి కూడా ఉభయదేశాల ప్రతినిధివర్గాలవారు లేచి ఉన్నారు.

మనిలాలో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

మనీలా, జనవరి 26

ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో 5 వేల మంది విద్యార్థులు, కార్మికులు కాగడాలు ఊరేగింపు జరిపి 'అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి' అంటూ నినాదాలు చేశారు.

ఫిలిప్పీన్స్‌లోని అమెరికన్ స్థావరాలలో 32 మంది ఫిలిప్పీన్ పౌరులు చంపివేయబడినందుకు నిరసనగా ఈప్రదర్శన జరిపారు దేశంలోని అమెరికన్ సైనిక స్థావరాలన్నింటిని ఎత్తివేయాలని వారు డిమాండు చేశారు.

ఈజిప్టుతో నౌకా సర్వీసు ప్రారంభం

బొంబాయి, జనవరి 26

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిన్ననే భారత-అరబ్ రిపబ్లిక్ దేశాలమధ్య ఓడల రవాణా సర్వీసు ప్రారంభమైంది.

లాంఛనప్రాయంగా ఈ ప్రారంభోత్సవం బొంబాయి. కలకత్తా రేవుల్లో యేకకాలంలో జరిగింది.

భారత నౌకా రవాణా సంస్థకు చెందిన "విశ్వజయ" అనే నౌక బొంబాయినుంచీ, "విశ్వశుద్ధ" అనే మరో నౌక కలకత్తానుంచీ, అరబ్ రిపబ్లిక్ తీరంలోని వివిధ రేవులకు బయలుదేరాయి ఈ కార్పొరేషన్‌కు చెందినదే మరో ఓడ యీ వారాంతంలో అలెగ్జాండ్రియా రేవునుండి మనదేశానికి బయలుదేరుతుంది.

బొంబాయిరేవులో యీ ప్రారంభోత్సవాన్ని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ రమానాథ్‌సింగ్ జరిపారు.

కలకత్తా రేవులో అరబ్ రిపబ్లిక్ వాణిజ్య ప్రతినిధి అహ్మద్ అమ్మల్లా ప్రారంభోత్సవం గావించారు.

భారత్-అరబ్ రిపబ్లిక్ దేశాల మధ్య ఇటీవలనే కుదిరిన ఒక వాణిజ్య ఒప్పందం ఫలితంగా ఈ సర్వీసు ప్రారంభింపబడింది. మన దేశంలోని మరో రెండు ప్రయివేటు నౌకా సంస్థలు గూడా కార్పొరేషన్ సర్వీసుకు అనుబంధంగా ఓడలతో మనకు పుతాలు, ఈజిప్టుకు అవసరమైన సరుకులు తీసుకుపోతాయి.

చిదంబరంలో కాల్పులు: విద్యార్థి మరణం

మద్రాసు, జనవరి 27

చిదంబరంవద్ద విద్యార్థుల గుంపుపై పోలీసులు కాల్పులు జరిపగా ఎలితంగా ఒక విద్యార్థి మంజీవాడు మరొక ఇద్దరు విద్యార్థులు గాయాలు తగిలాయి.

రాష్ట్రంలో ఎవిధ ప్రాంతాలలో అరెస్టుచేసిన విద్యార్థులను విడుదల చేయాలంటూ వీరు సమ్మె చేస్తున్నారు.

అన్నామలై విశ్వవిద్యాలయరిజిస్ట్రారుఇంటికి నిప్పంటించి అయిదు తరిమివేయగా ఈ ఎదురులు జరిగాయని అంటున్నారు

కాల్పులపై విచారణ జరుపుతామని ప్రభుత్వం ప్రకటించింది.

మద్రాసులో విద్యా సంస్థల మూసివేత

మేనేజిమెంట్లకు రాష్ట్రప్రభుత్వం సూచన

మద్రాసు, జనవరి 27

మద్రాసు నగరంలోని అన్ని పాఠశాలలను, కళాశాలలను సోమవారం వరకు మూసివేయవలసిందిగా మేనేజిమెంట్లను రాష్ట్ర ప్రభుత్వం సూచించింది

హిందీ వ్యతిరేక ఉద్యమంవల్ల ఏర్పడిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచన చేసింది.

అన్నామలై విశ్వవిద్యాలయాన్ని మూసివేస్తూ, హాస్టలునుండి విద్యార్థులను ఖాళీచేయవలసిందిగా రిజిస్ట్రారు ఉత్తర్వులు జారీచేశారు

చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయ ఆవరణలోనికి విద్యార్థులు ప్రవేశించి, రిజిస్ట్రారు ఇంటికి నిప్పుపెట్టారు, ఆవరణలోని ఒక టపు, మరికొంత సామాగ్రి ధ్వంసం చేయబడింది, ఇక్కడ జరిగిన కాల్పుల ఘటనలపై న్యాయ విచారణ జరిపేందుకు కడలూరు జిల్లా జడ్జిని ప్రభుత్వం నియమించింది.

చిదంబరం మున్సిపల్ చైర్మన్‌సు, ఇతర ప్రముఖులున్నప్పటికీ కాల్పులకు నేడు పోలీసులు అర్థమేం ఆదికారి ఫ్లు కాను మేజిస్ట్రేటు ముందు హాజరుపర్చు అరెస్టు చేయబడినవారిని 14 రోజులపాటు రిమాండ్‌లో వుంచాలని మేజిస్ట్రేటు ఉత్తర్వులుజారీచేశారు.

మద్రాసులో 30 బస్సుల ధ్వంసం

నగరంలోని వివిధ ప్రాంతాలలో విద్యార్థి ప్రదర్శకులు రాళ్ళు రువ్విన పరిణామంగా 7 బస్సులు పూర్తిగా ఎనికిరాకుండా అయిపోయాయని పోలీసులు నేటిరాత్రి ప్రకటించారు

సేలంజిల్లాలో 93 గురి అరెస్టు

సేలంజిలాలో ద్రవిడ మున్నేత్రకజగానికి చెందిన 93 గురిని ఇప్పటికి పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు అరెస్టయినవారిలో సేలం జిలా డియంకె లాల అధ్యక్షులు శ్రీ జి పి సోమసుందరం పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు ముత్తు, రాజారామ్‌లు ఉన్నారు

నిన్న సేలంలో డి. యం. కె. కార్యకర్తల కాంగ్రెస్ కార్యకర్తల మధ్య జరిగిన కొట్లాటలో 10 మంది గాయపడ్డారు డి. యం. కె. ఇండాను తీసివేయటానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించడంతో ఈ సంఘర్షణ ఏర్పడింది.

చిత్తూరు జిల్లాలో 17 మంది అరెస్టు

చిత్తూరుజిల్లాలో ద్రవిడ మున్నేత్రకజగం సాగిస్తున్న హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా నిన్న 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు

నల్లతెండాను ఎత్తేసుకు ప్రయత్నించిన కారణంగా సత్యవేడు గ్రామంలో 13 గురిని శాంతికిరంగంకరంగా ప్రవర్తించినందుకు నాగలాపురంలో 4 గురిని అరెస్టు చేశామని అధికారులు చెప్పారు.

తంజావూరులో సంతాపసభ

తంజావూరులోని సరోజినీ కళాశాల, వైద్య కళాశాల, పూల్సాల్ కళాశాల, సామీనున్న సహకార సంస్థలకు చెందిన విద్యార్థులుదాదాపు వేయిమంది నేడిక్కడ సమావేశమై హిందీ వ్యతిరేక ఆందోళనలో భాగంగా ఆత్మహనం చేసుకొన్న శివలింగం మరణానికి సంతాపం ప్రకటించారు మదురై, మద్రాసులలోని హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు జరిపిన హింసావర్షంను ఖండిస్తూ విద్యార్థులు తీర్మానించారు. తర్వాత నగరంలోని ప్రధాన వీధులగుండా విద్యార్థులు ఊరేగింపు జరిపారు.

మదురైలో విద్యార్థి మరణంచలేపట

గత సోమవారంనాడు మదురైలో జరిగిన ఘటనల సందర్భంగా గాయపడిన 9 మంది విద్యార్థులలో ఒక విద్యార్థి ఆస్పత్రిలో మరణించాడని వెలువడిన వార్త అబద్ధమని, ఆస్పత్రి అధికారులతో మాట్లాడిన తదుపరి ఈ సమాచారాన్ని తెలుసుకున్నానని మద్రాసు రాష్ట్ర హోంమంత్రి శ్రీ పి కక్కన్ నేడిక్కడ అన్నారు. అయితే ఆ గాయపడిన విద్యార్థి కనపడటంలేదనికూడా ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

సింగపూర్‌లో నిరాహారదీక్ష

సింగపూర్‌లోని భారత హైకమీషనర్ కార్యాలయం ఎదుట నల్లరు భారతీయులు హిందీని అధికార భాషగా చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసనగా నిరాహారదీక్ష ప్రారంభించారు.

విదేశాల్లోవున్న భారతీయులైనా తమ హిందీని అధికార భాషగా చేయటాన్ని వ్యతిరేకిస్తున్న విషయం భారత ప్రభుత్వం గమనించాలని, భారత ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని వారు కోరారు.

మదురైలో ఉద్రిక్త పరిస్థితి

మదురై, జనవరి 28

మదురైలో ప్రభుత్వ సాంకేతిక కళాశాల ఎదుట ఎగురవేయబడిన నల్ల జెండాను నేటి ఉదయం తీసివేస్తున్న సమయంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

ఇదివరకే ఎగురవేయబడిన నల్ల జెండా, అధికారుల ఉత్తర్వుననుసరించి గత రాత్రి తొలగించబడింది.

నేటి ఉదయం మరల విద్యార్థులు ఇంకొక నల్లజెండాను ఎగుర కారు

నల్లజెండాను తీసివేయవలసి దిగా విద్యార్థులను పోలీసు ఇన్‌స్పెక్టరు అడిగారు తర్వాత వచ్చి శ్రీనివరిజాలను ఎదుర్కోవలసి వస్తుందని విద్యార్థులను హాస్టల్‌వార్డెన్‌ను ఇన్‌స్పెక్టరు హెచ్చరించారు

బాష్పవాయువు దిగ్బంధం, సాయుధ పోలీసులను (మలబార్ స్పెషల్ పోలీసు) సన్నద్ధం చేసివుంచారు.

కొంతసేపైన తర్వాత విద్యార్థులు హాస్టల్ ఆవరణలోనికి వెళ్ళిపోయారు. పోలీసులు సంతలె దాను తొలగించివేశారు. ఆ ప్రాంతాన్ని పోలీసులు కాపలా కాస్తూనే వున్నారు.

110 మంది అరెస్టు

డి యం, కె. పాసుమతివదలని చెప్పబడే వారిని గత రాత్రి పోలీసులు 110 మందిని అరెస్టు చేశారు మొత్తం ఇక్కడ అరెస్టయిన వారి సంఖ్య 218 కు పెరిగింది

మద్రాసు ఘటనలకు నందా సంతాపం

కలకత్తా, జనవరి 28

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా మద్రాసులో జరిగిన ఘటనలు తనకు చాలా విచారం కలిగించాయని కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు కలకత్తాలో తెలిపారు.

ఈ వేళ సాయంత్రంనుండి ప్రారంభం కానున్న తూర్పుమండల సమితి సమావేశంలో పాల్గొనేందుకు నందా కలకత్తా వచ్చారు.

ఇంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ వలసిన కారణం ఏమి లేదని హిందీ అయన విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

"ప్రజలు, ఈ ఆందోళనను రెచ్చగొడుతున్నవారూ విజ్ఞత చూపగలరని అనుకున్నాను" అయన అన్నారు

"అక్కడి ప్రజల ఈ అనవసరత్యాగాలూ, కష్టాలూ' తనకు చాలా బాధ కలిగించాయన్నారు

హిందీయేతర భాషల ప్రజల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకున్నామనీ భయానికిగాని, అనుమానాలకుగాని అవకాశం లేదనీ అయన వివరించారు "నేనీ విషయం కొద్దిరోజుల క్రితం మద్రాసులోనే స్పష్టంచేశానన్నారు.'

బళ్ళారి హిందీ మహాసభ హత్యం

బళ్ళారి, జనవరి 27

భారతదేశంలో హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టడంవల్ల హత్యాన్ని ప్రకటిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని అన్నిశాఖల్లోను హిందీని ప్రవేశ పెట్టి అభివృద్ధి పరచేందుకు తగుదర్యలను గైకొనాలనికోరుతూ రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన హిందీ ఉపాధ్యాయుల విద్యార్థుల మహాసభ తీర్మానించింది, జనవరి 24 న ఈ మహాసభ ముగిసింది.

ఈమహాసభ స్థానిక హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యాన జరిగింది

హిందీభాష అభివృద్ధికి ఈ సభ పెక్కు సూచనలు చేసింది. హిందీ బోధన తప్పనిసరిగా వున్న పాఠశాలలకు నూటికి మూడు పాఠ్య గ్రంథాలను మంజూరు చేయాలని, అన్ని పాఠశాలల్లోనూ హిందీని నిర్బంధంగా ప్రవేశ పెట్టాలని, హిందీ వంటితులకు, ఉపాధ్యాయులకు అధిక సౌకర్యాలను కల్గించాలని ఈ సభ సూచించింది.

హిందీని ప్రవేశ పెట్టటంలో మైసూరు రాష్ట్ర ప్రభుత్వం హృదయ పూర్వకంగా చర్యలను గైకొనటంలేదని సభ ఆసంతృప్తిని వ్యక్తం చేసింది మైసూరు ప్రభుత్వం ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసికొనివనిచేయాలని సభ కోరింది.

మదురైలో పాఠశాల మూసివేత

మదురై, జనవరి 28

మదురైలో ప్రభుత్వ సాంకేతిక కళాశాల ఎదుట ఎగురవేయబడిన నల్ల జెండాను నేటి ఉదయం తీసివేస్తున్న సమయంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

ఇదివరకే ఎగురవేయబడిన నల్ల జెండా, అధికారుల ఉత్తర్వుననుసరించి గత రాత్రి తొలగించబడింది.

నేటి ఉదయం మరల విద్యార్థులు ఇంకొక నల్లజెండాను ఎగుర కారు

నల్లజెండాను తీసివేయవలసి దిగా విద్యార్థులను పోలీసు ఇన్‌స్పెక్టరు అడిగారు తర్వాత వచ్చి శ్రీనివరిజాలను ఎదుర్కోవలసి వస్తుందని విద్యార్థులను హాస్టల్‌వార్డెన్‌ను ఇన్‌స్పెక్టరు హెచ్చరించారు

బాష్పవాయువు దిగ్బంధం, సాయుధ పోలీసులను (మలబార్ స్పెషల్ పోలీసు) సన్నద్ధం చేసివుంచారు.

కొంతసేపైన తర్వాత విద్యార్థులు హాస్టల్ ఆవరణలోనికి వెళ్ళిపోయారు. పోలీసులు సంతలె దాను తొలగించివేశారు. ఆ ప్రాంతాన్ని పోలీసులు కాపలా కాస్తూనే వున్నారు.

అధికారభాషవిషయంలో ఆంధ్రప్రభుత్వం వైఖరి

తెలుగును అమలుజరిపే వరకూ ఇంగ్లీషే వుంటుందని మంత్రి వివరణ

హైదరాబాద్, జనవరి 27

జనవరి 26 నుండి హిందీని అధికారభాషగాగుర్తిస్తున్నందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి మార్పు లూ కొత్తగా జరగబోవటంలేదని, తెలుగును అధికారభాషగా అమలు జరిపే వరకు ఇంగ్లీషునే అధికార భాషగా కొనసాగిస్తామని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి వి నరసింహారావు నేడిక్కడవిలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అధికారభాషకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో అనుసరించే విధానాన్ని గురించి ఆయన వివరిస్తూ, తెలుగును అధికారభాషగా అమలు జరిపే వరకు ఇంగ్లీషు అధికారభాషగా రాష్ట్రంలో అమలు జరుగుతూ వుంటుందని గత శాసన సభా సమావేశంలో తీర్మానం చేయబడిందని, అదే విధానం ఆంధ్రప్రదేశ్‌లో అనుసరిస్తామని అన్నారు.

తెలుగును అధికారభాషగా అమలుజరపడం వెంటనే సాధ్యంకాదని కూడ అన్నారు, అది అనేక విషయాలమీద ఆధారపడి వుందని, తెలుగుపై పురైదర్శ కొరత, తెలుగు షార్ట్‌హాండ్ రిపోర్టర్ల కొరత దట్టాలను తెలుగులోనికి అనువదించే నడుపాయాలు లేకపోవటం మొదలయిన అనేక ఇబ్బందులు వున్నాయని తెలిపారు.

అయితే సాధ్యమైనంత త్వరలో తెలుగును అధికారభాషగా అమలు జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు, తెలుగు పైపు రైటర్ కీబోర్డును ప్రభుత్వం అంగీకరించిందని, సాంకేతిక విద్యా శాఖ రైక్టర్‌చేత తెలుగు షార్ట్ హాండ్ తయారు చేయబడిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రానికి మధ్యగాని, ఆంధ్రప్రదేశ్‌కు ఇతరరాష్ట్రాలకూ మధ్యగాని జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రస్తుతానికి ఇంగ్లీషులోనే జరపబడతాయని చెప్పారు.

మద్రాసు ప్రభుత్వం రాజీనామా చేయాలి

కోయంబత్తూర్‌లో 20 వేలమంది విద్యార్థుల డిమాండ్

కోయంబత్తూరు, జనవరి 27

భాషానిషేధంలో తమిళుల ప్రయోజనాలను రక్షించలేని మద్రాసు ప్రభుత్వం రాజీనామా చేయాలని కళాశాల, హైస్కూలు విద్యార్థులు హోరెత్తుతున్నట్లే నేడొక ప్రదర్శనంలో డిమాండు చేసింది అంతకుముందు ఈరు నగర వీధులలో

ఇండొనీషియా భారత సంబంధాలు పెంపొందాలని డాక్టర్ సోకర్నో ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 27

భారత - ఇండొనీషియా దేశాలమధ్య స్నేహసహకారాలను మరింత పెంపొందించవలసిన అవసరాన్ని డాక్టర్ సోకర్నో నొక్కి చెప్పారు.

గతవారం జకార్తాలో భారత నూతన రాయబారి శ్రీ సి. రత్నం తన అధికార పత్రాలను సమర్పించిన సందర్భంలో ఇండొనీషియా అధ్యక్షుడు సోకర్నో ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు

ఉభయదేశాల ప్రజలు, తమ జాతీయ స్వాతంత్ర్యం సాధించుకోవడానికి ఎన్నో కష్టనష్టాలను అనుభవించారు. వలస, సామ్రాజ్యదోపిడిని నిర్మూలించడంలో రెండుదేశాల నాయకులు ఎన్నో చిక్కులను ఎదుర్కొన్నారు. కొత్త ప్రపంచాన్ని సృష్టించడంలో, సయోవలసవిధానంనుంచి ప్రపంచాన్ని విముక్తి చేయడంలో మన ఉభయదేశాలు తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి ఇందుకు మన ఉభయదేశాలమధ్య సంబంధాలు పెంపొందాలి.

ఆసియా, ఆఫ్రికా దేశాల సంఘీభావాన్ని పెంపొందించవలసిన అవసరాన్ని డాక్టరు సోకర్నో వక్కాణించారు.

మారిషస్ ప్రధానికి శ్రీ శాస్త్రి విందు

న్యూఢిల్లీ, జనవరి 26

మారిషస్ త్వరలోనే స్వతంత్రం పొంది కామన్వెల్త్‌లో సభ్యరాజ్యంగా యేర్పడగలదనే ఆశాభావాన్ని భారత ప్రధాని ఇక్కడ మారిషస్ ప్రధాని డాక్టర్ యస్.రామ్‌గులాంకు ఇచ్చిన ఒక విందు సందర్భంలో ప్రకటించారు.

"మారిషస్‌కు భారతదేశం సర్వవిధాల తోడ్పడుతుంది. బ్రిటన్‌తో మీ రాజ్యాంగ సంప్రతి పులు సఫలం కాగలవనిఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు.

మారిషస్ ప్రధాని వారం రోజులుగా మన దేశంలో పర్యటిస్తున్నారు. ఆయన వెంట ఆ దేశానికి చెందిన మరో 5 గురు మంత్రులు గూడా వున్నారు.

"Account Test - Executive officers, Part I, II, P.W D & Zilla Parishad tests Postal Tuition offered prospectus Free-Apply **Account Test Institute, Madras-8.**"

కోరింత దగ్గు అనే తక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగ మార్కు మందు ప్రాణదానమిచ్చును. పిల్లలకు నంత వించు కోరింత దగ్గుకు విరపాయకరమైన మందు 8 అమావాస్యలు పోవలయునని యేమారవద్దు. 8 రోజులలో తప్పక గుణమిచ్చును. ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును

జి. ఎస్. స్టియర్స్ & కో.,
మద్రాసు-1.
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు
సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు
రాంగోపాల్ పిరి విజయవాడ-1.

9 వ వారం

శ్రీ శాస్త్రికి బిరేన్ మిత్రా లేఖ

భువనేశ్వర్, జనవరి 26

కేంద్ర మంత్రివర్గ నవ-కమిటీ తనపై జరిపిన విచారణకు సమాధానంగా ప్రధాని శ్రీ శాస్త్రికి తాను లేఖ వ్రాశానని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

తాను పంపిన సమాధానంలో వున్న అంశాలను తెలపటానికి ఆయన నిరాకరించారు.

ఆఫ్రేషియా సభలో మలేషియాకు స్థానం

కలదని భారత హైకమిషనర్ ప్రసంగం

కౌలాలంపూర్, జనవరి 28

స్వేచ్ఛా, స్వతంత్ర దేశంగా మలేషియా ఆసియా ఆఫ్రికా సమావేశాలలో పాలొనే హక్కును అన్నివిధాల కల్గివున్నదని ఉద్ఘాటిస్తూ కౌలాలంపూర్‌లోని భారత హైకమిషనర్ శ్రీ ఎమ్ కె కిద్వాయ్ నేడు మలేషియా రేడియోలో ప్రసంగించారు.

హేస్టింగ్స్ బాండా నియంతృత్వ ధోరణి

జోంబా, జనవరి 26

మలావిలో "విద్రోహ" చర్యలను తాను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తానని మలావీ ప్రధాని డాక్టర్ హేస్టింగ్ బాండా నేడు పార్లమెంటులో పబ్లిక్ సెక్యూరిటీ ఆర్డినెన్స్ సవరణ బిల్లును ప్రతిపాదిస్తూ తెలిపారు.

తాను నియంతృత్వ పద్ధతిలో నైనాసరే దేశాన్ని పాలిస్తానని ఆయన అన్నారు.

జమ్మూలో కాంగ్రెసు కార్యాలయం ఏర్పాటు

జమ్మూ, జనవరి 27

ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాంగ్రెసు కేంద్ర కార్యాలయ ఆవరణలో నిన్న ఉదయం త్రివర్ణపతాకాన్ని జమ్మూ కాశ్మీరు ప్రధాని శ్రీ పాదిక్ ఆవిష్కరించారు.

మొదట శ్రీ పాదిక్, ఆ తరువాత మాజీ ప్రధాని శ్రీ వంసుద్దీన్‌గారలు కాంగ్రెసు సభ్యత్వాన్ని స్వీకరించారు

పెకింగ్‌లో సుబాంద్రియో చర్చలు

హాంగ్‌కాంగ్, జనవరి 27

ఆగ్నేయాసియాలో సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించే విషయంలో చైనా, ఇండొనీషియా పరస్పరం సహకరించుకోవడాన్ని గురించి తాను పెకింగ్‌లో చైనా నాయకులతో చర్చించానని ఇండొనేషియా విదేశాంగ మంత్రి డాక్టరు సుబాంద్రియో ప్రకటించారు

తన చైనా పర్యటన ముగిసిన సందర్భంలో డాక్టరు సుబాంద్రియో పెకింగులో ఏర్పాటుచేసిన విందులో పై విషయం ప్రకటించినట్లు నవచైనా వార్తా సంస్థ తెల్పింది.

ఆగ్నేయాసియాలో అమెరికా, బ్రిటన్‌ల నాయకత్వాన సామ్రాజ్యవాదం స్వైరవిహారం చేస్తున్నంతకాలం. చైనా ఇండొనీషియాల సౌభాగ్యవంతం కాజాలవని ఆయన అన్నారు.

పాక్ పాలకుల రెండు నాల్కల ధోరణి

ఐ. రా. స. లో భారతప్రతినిధి నిశిత విమర్శ

ఐరాస, జనవరి 28

పాకిస్తాన్ పాలకులు స్వయం నిర్ణయాధికారం గురించి యితరులకు హితవు చెప్పేబదులు ఆ సూత్రాన్ని వారే ముందుగా తూర్పు పాకిస్తాన్ బెలూచిస్తాన్ ఫక్తూనిస్తాన్ ప్రాంతాలకు వర్తింపజేయడం, రెండు నాల్కల ధోరణి కట్టిపెట్టడం మంచిదని భారత ప్రతినిధి శ్రీ బి యన్ చక్రవర్తి నిన్న ఐ రా స.లో పాక్ విదేశాంగ మంత్రిభుట్టోకుసమాధానంయిచ్చారు

పాక్ ప్రతినిధి మా ఆరోపణల్లో ఒక్కదానికి సూటిగా జవాబివ్వలేకపోయారు. కాశ్మీర్ సమస్యను తెచ్చి పాతపాటనే వల్లించారు. అని శ్రీ చక్రవర్తి విమర్శించారు

పాకిస్తాన్ భారతదేశానికి ఆఫ్రో ఆసియా దేశాలకూ మధ్య తంపులు పెట్టజూస్తున్నది ఈ ఉపఖండంలోనూ యీ ప్రాంతమంతటిలోనూ అయుధాల పోటీకి దిగి, ఉద్రిక్తతలను సృష్టించిన బాధ్యతపాకిస్తాన్‌దే. భారతపై దుర్మాక్రమణకు దిగింది పాకిస్తానే ఇప్పుడేమో చైనా అణ్వస్త్రపరీక్షను సమర్థిస్తూ తమ దుర్మాక్రమణ విధానాలను సమర్థించుకో జూస్తున్నదికూడా వారే అనిఆయన అన్నారు.

భుట్టో కుతర్కం

పాకిస్తాన్‌వంటి ఒక చిన్నదేశం ఒక పెద్ద పొరుగురాజ్యాన్ని ఎలా కవ్వించగలదని భుట్టో తర్కిస్తున్నారు. మరి ఆయనే యిటీవల ఒక అమెరికన్ పత్రికలో రాసిన ఒకవ్యాసంలో, అమెరికాతో సఖ్యత కుదుర్చుకోవడం ద్వారా తాముఆర్థికంగానూ, సైనికంగానూకూడా భారత్‌పై బలాధిక్యత సంపాదించుకున్నామని చెప్పుకున్నారు. కృత్రిమంగా తమకు చేకూరిన యీ అండ దండలను చూసుకొనే పాకిస్తాన్ విర్రవీగుతూ వుంది. అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ యేనాడూ, యెవరిపైనా దురాక్రమణ జరిపి వుండలేదనే భుట్టో వాదనను ప్రస్తావించి, ఆయన జమ్మూ కాశ్మీర్ సరిహద్దును ఉల్లంఘించి, 32 వేల చదరపుమైళ్ళ భారత భూభాగాన్ని ఆక్రమించి వున్నది పాకిస్తానే నన్నారు.

నిర్యుద్ధ సంధి

నిర్యుద్ధసంధి చేసుకుందామని భారత్ పాకిస్తాన్‌కు ప్రతిపాదించింది తాము ఐ రా స సభ్యులమనీ ఐ రా స ప్రణాళికకు బద్ధులుగా వుంటున్నామనీ, అందుకని వేరే నిర్యుద్ధ ఒప్పందం యెందుకని భుట్టో అంటున్నారు. పాకిస్తాన్ ఐ రా స సభ్యత్వం పొందిన 20 రోజుల్లోనే కాశ్మీర్‌పై దురాక్రమణ చేసిందనే వాస్తవాన్ని ప్రపంచం విస్మరించజాలదని ఆయన అన్నారు.

కాశ్మీర్ తమదేనని చేసే పాక్ వాదనకూ కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం వుండాలనే వాదనకు బొత్తిగా సంబంధం కుదరదు జమ్మూ కాశ్మీరును కబళించేయాలనే వారి దుష్ట చింతనకు యిది ఒక మేలిముసుగు మాత్రమే సుడెటన్ లాండుకు స్వయం నిర్ణయాధికారం వుండాలని చెబుతూనే హిట్లర్ ఆనాడు జకోస్లోవేకియాపై దాడి చేశాడు గదా అని శ్రీ చక్రవర్తి అన్నారు.

పాక్ ప్రతినిధి ప్రసంగం

శ్రీ చక్రవర్తి ప్రసంగం తరువాత పాక్ స్థాయి ప్రతినిధి అమ్జద్ అలి మాట్లాడాడు

బెలూచిస్తాన్, పఖ్తూనిస్తాన్‌ల స్వయం నిర్ణయాధికారం సమస్యను దాటవేసి ఆయన తూర్పు బెంగాల్ ముస్లిం లు పాక్ స్వాతంత్ర్యోద్యమానికి అగ్రశ్రేణిలో నిలిచారు, వారు యిటీవల జరిగిన అధ్యక్షుని ఎన్నికల్లో గూడా తమ యీ వైఖరినే మరోసారి ధృవీకరించారు అని చెప్పాడు తూర్పు పాకిస్తాన్, బెలూచిస్తాన్, పఖ్తూనిస్తాన్‌లకు స్వయం నిర్ణయాధికారం అగత్యం యేమీలేదు అని చెప్పారు.

'వృథావాగ్వాదం'

శ్రీ చక్రవర్తి సభావేదికపైకివెళ్ళి పాక్ విదేశాంగమంత్రిగానీ, ఆసియ శాశ్వత ప్రతినిధి అమ్జద్ అలిగానీ తమ ప్రశ్నలు వేటికీ సూటిగా సమాధానం యివ్వనేలేదనీ కాగా ఈ చర్చ అంతా నిష్ప్రయోజనమని చెప్పారు.

జౌళిపరిశ్రమకు నిబంధనావళి

కేంద్రానికి సలహాసంఘం సూచన

బొంబాయి, జనవరి 28

దేశం మొత్తంగా జౌళివర్తకానికి వర్తించే ఒకే విధమైన ప్రవర్తనా నిబంధనావళిని ప్రవేశపెట్టాలని జౌళి కంట్రోల్ సలహా సంఘం కేంద్రప్రభుత్వానికి యీ వారం సిఫార్సు చేసింది.

ఈ నిబంధనలను అమలు పరిచేటందుకు బొంబాయి, అహమ్మదాబాద్, కాన్పూర్, కలకత్తా, మద్రాసువంటి జౌళిపరిశ్రమ కేంద్రాలలో మిల్లు యజమానుల వ్యాపారస్తుల, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో ప్రాంతీయ కమిటీలు నేర్పాటు చేస్తారు ?

సలహా సంఘం కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా సమక్షంలో నిన్న సమావేశమైంది ఈ సమావేశానికి వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ రామస్వామి హాజరైనారు మూడు మాసాల క్రితం ప్రవేశపెట్టిన జౌళి సరుకుల కంట్రోల్ పథకం సాఫీగా కొనసాగుతున్నదనీ, కంట్రోల్ శ్రేణిలోనికి తీసివేసిన రకాల వస్త్రాల ధరలు యీ దరిమిలా 5 శాతం తగ్గాయనీ వారు తమ సంతృప్తిని ప్రకటించారు.

ఈ సందర్భంలో జరిగిన జౌళి పరిశ్రమాధిపతుల ఒక సభలోనూ, సీస్ గూడ్స్ వర్తకుల మరో సభలోనూ శ్రీ షా ప్రసంగించారు కంట్రోల్ వస్త్రాల ధరను పెంచే యోచన యేదీ లేదని మంత్రి చెప్పారు.

1964 లో వస్త్రోత్పత్తి

1964 సంవత్సరంలో మిల్లు రంగంలో 520 కోట్ల గజాలు, వికేంద్రీకృత రంగంలో సహా మొత్తం 840 కోట్ల గజాలంగుడ్డ వుత్పత్తి జరిగిందని అధికారరీత్యా ప్రకటించారు

ఇజ్రాయిల్ తమ దేశ పరిహద్దులను పుల్లచేస్తున్నదంటూ సిరియా ప్రభుత్వం ఐ, రా, స కు ఒక లేఖ రాసింది.

* * *

ఒరిస్సా మంత్రుల వ్యవహారాలను పరిశీలిస్తున్న కేంద్రమంత్రివర్గ వుపసంఘం 27వ తేదీన ఢిల్లీలో సమావేశమైంది.

ఆంధ్ర విశ్వ విద్యాలయంచే పి. హెచ్.డి.,డి.ఎస్‌సిడిగ్రీలు

వాల్తేరు, జనవరి 25

శ్రీయుతులు కె వెంకటేశ్వర్లు బి. ఏ (ఆనర్సు)గారికి" మహాభారతంలో రాజనీతి" అనే విషయం మీద వ్రాసిన థీసిసును ఆమోదించి ఆంధ్ర విశ్వవిద్యాలయం వెనేట్ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫి (పి. హెచ్. డి) డిగ్రీని ఇచ్చింది.

శ్రీ పి రామకృష్ణమూర్తి ఎం ఎస్ సి గారికి జియోఫిజిక్సులో డి ఎస్‌సి. గారికి (డాక్టరు ఆఫ్ సైన్సు) నిచ్చింది.

శ్రీ బి. పద్మనాభమూర్తి ఎం. ఎస్‌సి జియోఫిజిక్సులోనే డి యస్ సి. డిగ్రీ ఇవ్వబడింది.

శ్రీ కె వెంకటరెడ్డిగారికి న్యూక్లియర్ ఫిజిక్సులో డి ఎస్‌సి డిగ్రీ నిచ్చారు.

శ్రీ కె పార్థసారథి ఎం ఎస్‌సి కి న్యూక్లియరు ఫిజిక్సులోనే డి. ఎస్‌సి. డిగ్రీ నిచ్చారు.

హైద్రాబాద్‌లో విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

కాలేజీ యూనియన్ ఎన్నికలవిషయమై

హైద్రాబాద్, జనవరి 27

సమ్మెలో పాల్గొంటున్న అగ్రహారేవేరుల్లైన 5 వేల మంది విద్యార్థులు నేడు పెన్లీ హైస్కూలు, సైన్సు విభాగంలోని పరికరాలను మెడికల్ కాలేజీలోని గాజు కిటికీలను బద్దలు కొట్టారు. నగరమంతటా పూరేగింపు జరిపారు.

ముంతాజ్ కాలేజి విద్యార్థి నాయకుడు కిషన్ ఈ వేళకు 5 రోజులుగా నిరాహార దీక్ష సాగించుతున్నారు. ముంతాజ్ కాలేజీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక అక్రమమని, ఈ ఎన్నికను రద్దుచేయాలని వలసిందని ఈ నిరాహారదీక్ష సాగించుతున్నారు

కిషన్ నిరాహారదీక్షకు ప్రతికూలంగా, అధ్యక్షుడుగా ఎన్నికైన గౌస్ మొయిద్దీన్ ప్రధాన కార్యకర్త వహీయుద్దీన్ రషీద్‌గార్లు నిరాహారదీక్ష సారంభించారు

నేటి పూరేగింపు నానక్‌రామ్ భగవాన్‌దాస్ కాలేజీనుండి బయలుదేరింది. వీరితోనిటీకాలేజీ, వివేకవర్ధనీ కాలేజీ, మెడికల్ కాలేజీ, విద్యార్థులుకదిలారు సుల్తాన్‌బజారువద్ద యూనివర్శిటీకాలేజీ విద్యార్థులుకదిలారు. తతిరేగింపు ముందుకు సాగినకొలదీ న్యూసైన్సు కాలేజీ విజామ్ కాలేజి, అన్వర్ - యూల్ ఉలూమ్ కాలేజీ, సైయిపాబాద్ కాలేజీల విద్యార్థులు వీరిలో కలిశారు.

ముంతాజ్ కాలేజీ యూనియన్ ఎన్నికలు అక్రమమని సవాలుచేసిన కిషన్‌ను నలుగురు విద్యార్థులు కొట్టారట, ఈ ఘటనపై విచారణ జరిపిన వైస్ ఛాన్సలర్, ఆ కాలేజీనుండి వెళ్ళగొట్టబడిన కిషన్‌ను తిరిగి తీసుకోవాలని. అతనిని కొట్టిన వారిపై దర్యాప్తు తీసుకోవాలనీ ముంతాజ్ కాలేజీ అధికారవర్గానికి తెలియజేశారు. కాలేజీయూనియన్ ఎన్నిక సక్రమంగా లేదని కూడా వైస్‌ఛాన్సలర్ చెప్పినట్లు తెలుస్తోంది.

అయితే ముంతాజ్ కాలేజీ పరిపాలకవర్గం కిషన్‌తోసహా అయిదుగురు విద్యార్థులనుకూడా కాలేజీనుండి వెళ్లగొట్టబడాలని పట్టుపట్టింది

దీనిలో విద్యార్థులు ప్రదర్శనలు ప్రారంభించారు.

యూనివర్శిటీ విచారణసంఘం నివేదికను, వెంటనే ముంతాజ్ కాలేజి అధికారులు అమలు జరపాలని, అలా అమలుజరప నిరాకరించినట్లయితే ముంతాజ్ కాలేజి గుర్తింపును విశ్వవిద్యాలయాధికారులు రద్దుచేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ కోర్కెల సాధనకే కిషన్ నిరాహారవ్రతం ప్రారంభించారు.

థాయ్‌లాండ్‌లో తిరుగుబాటు ?

బ్యాంకాక్ గుండెదడ

బ్యాంకాక్, జనవరి 27

ఈశాన్య థాయ్‌లాండ్‌లో విదేశీ కమ్యూనిస్టు దళాలు తిరుగుబాటును రెచ్చగొడుతున్నట్లు అరోపిస్తూ థాయ్ విదేశాంగ మంత్రి జనరల్ ప్రసాత్ దరుసాథిన్ నేడిక్కడ ప్రకటించారు.

లావోస్ ప్రభుత్వ సేన పలాయనం

వియంతియాన్ జనవరి 27

ఈశాన్య లావోస్‌లోని లావోస్ ప్రభుత్వ సేనలు పలాయనం చిత్తగిస్తున్నవని నేడిక్కడ అధికారరీత్యా అంగీకరించారు

ఈశాన్యలావోస్‌లోనిసామ్‌నావాఘ్రాంలో అత్యధిక ప్రాంతం గత ఆరేళ్లగా పాథెట్ లావోసేనల ఆదీనంలోనే వున్నది.

ఈ రాష్ట్రంలో కొద్ది ప్రాంతం మాత్రమే లావోస్ ప్రభుత్వ సేనల ఆదీనంలో వుంది ఆ ప్రాంతం నుంచి కూడా లావోస్ ప్రభుత్వ సేనలు యిప్పుడు పలాయనం చిత్తగిస్తూన్నవి.

లావోస్ ప్రభుత్వం తమ పలాయనాన్ని సమర్థించుకోవడానికి చైనా, ఉత్తర వియత్నామ్ బలాలు సామ్‌నావా రాష్ట్రంలో పెద్ద ఎత్తున కేంద్రీకరింద ఇదినవని వాటి తాకిడికి తట్టుకోలేక తమ సైనిక బలాలు వెనకడుగు వేయవలసి వస్తున్నదని ఆరోపిస్తూ నేడిక్కడ అధికార ప్రకటన వెలువరించారు

లావోస్‌లో పాథెట్‌లావో బలాలు ఎదుర్కొదాడి ప్రారంభించగల అవకాశం వున్నదని, ఆ బలాల కేంద్రీకరణ హెచ్చుగా వున్నదని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అమలాపురంలో స్వతంత్ర అభ్యర్థికి కమ్యూనిస్టు సమర్థన

అమలాపురం, జనవరి 28

అమలాపురం శాసనసభ ఉప ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కూచిమంచి వెంకటరత్నంగారిని కమ్యూనిస్టుపార్టీ బలపర్చుతుంది. అభ్యర్థుల పునఃపరిశీలన గడువు పూర్తి అయి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నడింపల్లి రామభద్రరాజుకు, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కూచిమంచి వెంకటరత్నంగార్లకు ముఖాముఖి పోటీ జరుగుతున్నది ఫిబ్రవరి 16న పోలింగ్ జరుగుతుంది. (వి. వి)

సమాచార వర్గీకరణ యంత్రాల ఎగుమతి

కలకత్తా, జనవరి 28

భారతదేశంలో తయారవుతున్న గణాంక సమాచార వర్గీకరణ యంత్రాలు పలుదేశాల్లో మంచి ఆదరణ పొందుతున్నవి. వీటి ఎగుమతులవల్ల 1964 లో మన దేశానికి రు 28 లక్షల మారక ద్రవ్యం లభించింది.

చేతివర్తకుల నిపుణులు కొందరికి వృత్తి వ్యవసాయం ఇచ్చేటందుకు చేతి పరిశ్రమల బోర్డు నిర్ణయించింది.

మంగళగిరిలో మూడు రైస్‌మిల్లులకు సీళ్లు

7400 బస్తాల ధాన్యం; 2500 బస్తాల బియ్యం స్వాధీనం; ముగ్గురి అరెస్టు

మంగళగిరి, జనవరి 28

గుంటూరుజిల్లా మంగళగిరిలోని మూడు రైస్‌మిల్లులను నిన్న ఉదయం నుండి స్పెషల్ ఇంటెలిజెన్స్‌యూనిట్, సి ఐ డి ఉద్యోగులు తనిఖీచేసి దికరేషన్ ఫారంలో స్టాకుసరిగా చూపెట్టలేదని "బి" బుక్కులో స్టాకు మొత్తం నమోదు చేయలేదని మూడు రైసుమిల్లులలోని మొత్తం స్టాకును- 7400 బస్తాల ధాన్యం, 2500 బస్తాల బియ్యం-స్వాధీనం చేసుకొని సీలు చేశారు, రక్షణచట్టం క్రింద ముగ్గురిని అరెస్టు చేశారు.

రామకృష్ణా రైస్‌మిల్లుకు ఫుడ్ గ్రైన్ డీలర్సు లైసెన్సు లేదని చెపుతున్నారు ఈ రైస్‌మిల్లులో 700 బస్తాల బియ్యం 1400 బస్తాల ధాన్యం స్వాధీనం చేసుకొని సీలువేసి మేనేజింగ్ పార్టనర్ శ్రీ కొత్తపల్లి వెంకటేశ్వరరావును అరెస్టుచేశారు.

ధనలక్ష్మీ రైస్‌మిల్లులో 800 బస్తాల బియ్యం, 3500 బస్తాల ధాన్యం స్వాధీనంచేసుకొని సీలువేసి మేనేజింగ్‌పార్టనర్ శ్రీ వల్లూరు సాంబశివరావుగారిని అరెస్టుచేశారు.

శ్రీ చింతక్రింది కనకయ్య వన్సు గ్రౌండినట్ ఆయిల్ అండ్ రైస్‌మిల్లులో 1000 బస్తాల బియ్యం 2500 బస్తాల ధాన్యం స్వాధీనం చేసుకొని సీలువేసి మేనేజింగ్ పార్టనర్స్ శ్రీ అన్నె సూర్యనారాయణ శ్రీ యెద్ద కోటేశ్వర్రావులు వుండగా మామూలు భాగస్వాము శ్రీ తూనుగుంట్ల హనుమంతరావును అరెస్టు చేశారు.

మొత్తం మూడు ఫ్యాక్టరీలలో స్వాధీనం చేసుకొన్న సరుకు విలువ సుమారు మూడు లక్షల యాభై అయిదు వేల రూపాయలు వుంటుందంటున్నారు.

ఈ కేసులను స్పెషల్ ఇంటెలిజెన్స్ యూనిట్ డి. యస్. ఏ. సి. ఐ. డి. శ్రీ ఏ. వెంకటరమణారెడ్డిగారు విజయవాడ సి. ఐ డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావుగార్లు పట్టుకొని ముగురిని రక్షణచట్టం క్రింద అరెస్టు చేశారు కేసును మంగళగిరి పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ కేసులకు సంబంధించిన వివరాలపై రైస్ మిల్ యజమానులను విచారించగా మిల్లులలోని మొత్తం స్టాకు గేటుబుక్కులో వున్నదని, ఆ పుస్తకంలో ఏ. సి. టి. ఓ. డి. సి. టి. ఓ. లు సంతకాలు వున్నవని చెబుతున్నారు ఆ పుస్తకంతో మాకు సంబంధం లేదని డిక్లరేషన్ ఫారంలోను "బి" బుక్కులోను సరుకు నమోదు చెయ్యకపోతే కేసు పెట్టవచ్చునని సి. ఐ. డి. డిపార్టు మెంటు ఉద్యోగులంటున్నారు. (పి. వి.)

నల్గొండలో

నల్లగొండజిల్లా సూర్యాపేటలో సోమవారం రోజున ఒక రైసుమిల్లుపై దాడిచేసి 2591 క్వింటాల్స్ ధాన్యం, 396 క్వింటాల్స్ బియ్యం పట్టుకున్నారు. అమరగూడెంలో 679 బస్తాల ధాన్యాన్ని తర్తకుల కొట్లలో కృష్ణాజిల్లా సత్యపాలెంలోని వివిధ గోదాములలో 500 బస్తాల బియ్యాన్ని పట్టుకున్నారు, ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

ప్రభుత్వ రవాణా సంస్థల 12 వ వార్షికసభ ఫిబ్రవరి 2 వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ బహదూర్ సభకు హాజరవుతారు.

అఖిలభారత కూరగాయల ప్రదర్శనం

న్యూఢిల్లీ జనవరి 27

జనవరి 29 వ తేదీనుండి 31 వ తేదీ వరకూ కొత్తఢిల్లీలోని పాంచ్ కూయిన్ రోడ్డులోగల కమ్యూనిటీ హాలులో వ్యవసాయ పరిశోధన శాలాకూ భారతీయ మండలి మూడు అఖిలభారత కూరగాయలప్రదర్శనలను ఒక దానిని ఏర్పాటు చేస్తున్నది అంతకు ముందువలెనే యిప్పుడుకూడా ఆంధ్రప్రదేశ్‌లోని కూరగాయల పెంపకందారులు ఈ ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారిని కోరియున్నారు.

క్యూబాకు ట్రాక్టర్ల ఎగుమతి

సోఫియా, జనవరి 28

కార్లోవ్‌లోని 'మెషిన్ బిల్డింగ్ ప్లాంట్' వారు తయారు చేసే ట్రాక్టర్లు అనేక దేశాలకు ఎగుమతి అవుతున్నాయి మొదటిసారిగా క్యూబాకు ఈ సంవత్సరం ట్రాక్టరులు ఎగుమతి అయ్యాయి. ఈ సంవత్సరాంతానికి 700 ట్రాక్టర్లు క్యూబా చేరుతాయి. వచ్చే సంవత్సరాంతంలో 800 ట్రాక్టర్లు ఎగుమతి చేయబడుతాయి.

ప్రతి గుటకలో

దీని విశాయొక్క ఆనందమును పొందండి

ఎల్లప్పుడు దీనినే త్రాగండి...

సామాజాభివృద్ధిలో సైన్స్ కీలక పాత్ర

కారైకుడి విద్యుత్ రసాయన శాస్త్ర గోష్ఠిలో సోవియట్ శాస్త్రవేత్త ప్లెస్కోవ్ ప్రసంగం

కారైకుడి, జనవరి 17

ఒకదేశ సౌభాగ్యాన్ని పెంపొందించే విషయంలో శాస్త్రీయవిజ్ఞానం ఒక శక్తిమంతమైన, సృజనాత్మకమైన శక్తిగా ఉపయోగపడుతుందనీ. ఆధునిక ప్రపంచంలో ఇది ఒక అతి ప్రధాన పాత్ర నిర్వహించుతుందనీ సోవియట్ రష్యా శాస్త్రీయ విజ్ఞాన పరిషత్తు సభ్యుడు డాక్టర్. యు ఎ. ప్లెస్కోవ్ నేడిక్కడ అన్నారు.

సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు విద్యుత్ రసాయన విభాగంతో ప్లెస్కోవ్‌పనిచేస్తున్నారు

కారైకుడిలో కేంద్ర విద్యుత్ రసాయన సంస్థ అయిదవ గోష్ఠిలో మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్రీయ విజ్ఞాన పరిశోధన ప్రధాని నెహ్రూపేరుతో ముడివడి ఉండక తప్పదని అన్నారు

విద్యుత్ రసాయన శాస్త్రం పరిమితమైనది, ప్రత్యేకమైనది అయినప్పటికి చాలా అవసరమైనదని ఆయన అన్నారు.

భూమిలోని గనులు మొదలు అంతరిక్ష రాకెట్లవరకు ఈ విద్యుత్ రసాయన శాస్త్రం లేనిదే అభివృద్ధి చెందజాలవని అన్నారు.

ఈ అంశంపై గోష్ఠులను ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరమైన విషయమని విద్యుత్ - రసాయన శాస్త్రజ్ఞులు తమ సమస్యలనుదర్శించడానికి వీలవుతుందని అన్నారు

విద్యుత్ రసాయన కేంద్రసంస్థ డైరెక్టర్ డాక్టర్ కె ఎస్ దాస్ మాట్లాడుతూ ప్రధాని నెహ్రూకు శాస్త్రీయ విజ్ఞానం పట్ల గాఢవిశ్వాసం వుండటంవల్ల, సామాన్య మానవుని దుర్భర దారిద్ర్యాన్ని బాధలను నివారించడానికి ఇదే ప్రధాన సాధనమని ఆయన నమ్మడంవల్ల దేశమంతటా శాస్త్రీయ విజ్ఞాన పరిశోధన కేంద్రాలను ఎంతో దూరదృష్టితో ఆయన నెలకొల్పారని అన్నారు. భారతదేశంనుండి ఇతర దేశాలనుండి వచ్చిన విద్యుత్-రసాయన శాస్త్రజ్ఞులకు స్వాగతం యిస్తూ యిటువంటి గోష్ఠుల ఆవశ్యకతను గుర్తించి విద్యుత్ - రసాయన శాస్త్రజ్ఞులు ఒక సంఘాన్ని ఏర్పరిచారనీ, ఇందులో పారిశ్రామికులు గూడా పాల్గొని పరిశోధనలకు తోడ్పడాలని కోరారు.

ఈ గోష్ఠిలో 7 దేశాలనుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొంటున్నారు.

'హిందీప్రాంతాలప్రజలు ఒక దక్షిణాది భాషను నేర్చుకోవాలి'

వారణాసిలో శ్రీ యస్. యం. జోషి

వారణాసి, జనవరి 27

దేశసమైక్యత నిమిత్తం కావాలంటే హిందీ మాట్లాడే ప్రాంతాలలోని ప్రజలు దక్షిణ భారతదేశంలోని నాల్గు భాషలలో కనీసం ఒక్క భాషనన్నా అధ్యయనం చేయాలని సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. యం. జోషి నేడిక్కడ అన్నారు.

దక్షిణ భారత దేశంలోని, ఇతర హిందీయేతరప్రాంతాలలోని ప్రజలు తమపై హిందీ భాష బలవంతంగా రుద్దబడుతున్నదనే భావనకు లోనుగాకుండా వుండేందుకు కూడా ఇది చాలా అవసరమని ఆయన అన్నారు

కాశీనగర్‌లోని హిందీ ప్రచారిణీసభలో శ్రీ జోషి ప్రసంగించారు ఈ సభకు పెక్కుమంది హిందీ పండితులు సాహిత్యవేత్తల